

చంద్రబాబు నాయుడిని ఫ్యాక్షనిస్టుగా చిత్రీకరించాలన్న జగన్ ప్రయత్నాలు ఫలించవు. చంద్రబాబుకు ఫ్యాక్షన్ చరిత్ర లేదు, నేరాల మచ్చ లేదు. ఫ్యాక్షన్, గన్ కల్చర్‌ను రాష్ట్రంలో పెంచాలని చూస్తే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



శనివారం 23.05.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 31 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00




# మా బ్రాండ్ 'జాబ్ క్రియేషన్'



- దార్శనికత, నమ్మకం, వేగానికి ప్రతిరూపం 'ఎస్ఏఈఎల్' సోలార్ ప్రాజెక్టు
- బ్రాండ్ సీబీఎన్ వల్లే ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి పరుగులు
- మాటిచ్చి చేతల్లో చూపే నాయకత్వంవల్లే పెట్టుబడుల వెల్లువ
- క్లీన్ ఎనర్జీ వినియోగించడమే కాదు... దేశానికి ఎగుమతి చేస్తాం
- సేల్ సోలార్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో మంత్రి నారా లోకేష్

**జమ్మలమడుగు(జర్నలిస్ట్ ఫైల్) :** ఈరోజు కేవలం ఒక సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం మాత్రమే కాదు, దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణ కలగలిసిన వేడుక అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం టి.కొండూరు గ్రామంలో రూ. 3వేలకోట్లతో నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ (సాయిజూ) వారి 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "మా నాన్న ఉత్తరం రాశారు.. మా తాత కల కన్నారు.. నేను ఆత్మలతో మాట్లాడాను అంటే నమ్మే వాళ్ళు ఎవరు లేరు బ్రదర్. మా బ్రాండ్ జాబ్ క్రియేషన్... మీ బ్రాండ్ గొడ్డలి." రెండింటికీ ఎంతో తేడా ఉందని అన్నారు.

**రాష్ట్రం చూపు.. జమ్మలమడుగు వైపు :** మంత్రి లోకేష్ మాట్లాడుతూ...రికార్డ్ టైమ్ లో సాయిజూ ప్రాజెక్ట్ పూర్తి అయింది. ఇది స్థానిక రైతుల విజయం, జమ్మలమడుగు యువత విజయం. మీ సహకారం వల్లనే ఈ ప్రాజెక్ట్ 11 నెలల్లో పూర్తి అయింది. రాష్ట్రం మొతం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఈరోజు ఇతర నియోజకవర్గాల వాళ్ళు మాకు కూడా ఇటువంటి కంపెనీలు వస్తే బాగుంటుంది అనుకుంటున్నారు. ఇక్కడ మెగా సోలార్ పార్క్ ఏర్పాటు చేసింది మనమే. ఇప్పుడు సాయిజూ తీసుకువచ్చింది మనమే. అదానీ, చింతా గ్రీన్, జెన్‌కో -- చీనూజ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లు తీసుకొచ్చింది మనమే. సాయిజూ రావడం వల్ల రైతులకు లబ్ధి జరిగింది, యువతకు ఉద్యోగాలు వచ్చాయి. కంపెనీలు తీసుకురావాలన్నా, ఉద్యోగాలు కల్పించాలన్నా అది ఒక్క మన బ్రాండ్ సీబీఎన్‌కి మాత్రమే సాధ్యమని అన్నారు.

**విజయానికి మూడు మెట్లు :** పెట్టుబడుల సాధన, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనలో ఏపీ విజయానికి ముఖ్యమైన మూడు కారణాలున్నాయి. అవి ఏంటంటే.. మొదటిది - బ్రాండ్ సీబీఎన్. "పెట్టుబడిదారులు ఇప్పుడు మేము ఎంత త్వరగా ఆంధ్రప్రదేశ్‌కు రాగలం?" అని అడుగుతున్నారు. ఎందుకంటే, ఇచ్చిన మాటను చేతల్లో చూపే నాయకత్వంతో నిర్మితమైన ఆంధ్రప్రదేశ్ నేడు ఒక గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగింది. రెండవది - స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. మేము స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను నమ్ముతాం. నిర్ణయాలు వేగంగా తీసుకుని, ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసినప్పుడే విధానాలకు విలువ ఉంటుంది. ఈ ప్రాజెక్టే అందుకు నిదర్శనం. ప్రాజెక్ట్ భూమిపూజ నుండి ప్రారంభోత్సవం వరకు రికార్డు స్థాయిలో 11 నెలల్లో పూర్తయింది. మూడవది - డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానం మరింత వేగవంతమైంది. మాది డబుల్-ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. రాష్ట్రప్రభుత్వ దార్శనికతకు కేంద్ర ప్రభుత్వ మద్దతు తోడైనప్పుడు అభివృద్ధి పరుగులు పెడుతుంది.

మిగతా 2లో...

## 'జీరో బడ్జెట్' ప్రకృతి వ్యవసాయమే లక్ష్యం

- రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది
- పెనికలపాడులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి లోకేష్
- సమీకృత సేంద్రియ సాగు చేస్తున్న రైతు ద్వారకానాథ రెడ్డి కుటుంబంతో మాటామంతీ
- సేంద్రియ పద్ధతిలో సాగుచేస్తున్న వివిధ పంటల పరిశీలన
- ప్రకృతి వ్యవసాయంతో అద్భుతాలు చేస్తున్న ద్వారకానాథ రెడ్డిని అభినందించిన మంత్రి

2

## అద్భుత నటుడు జగన్మోహన్ రెడ్డి

- మతాల మధ్య చిచ్చుకు కుట్ర పన్నారు
- తప్పుచేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు
- గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తాం
- రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతాం
- చేసే పనులు చెప్పుకోవాలి
- జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్

## స్థానిక ఎన్నికల వ్యూహంపై యాక్షన్ ప్లాన్

- స్థానిక ఎన్నికల వ్యూహంపై సీఎం చంద్రబాబుతో బీజేపీ మాధవ్ భేటీ



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, సమన్వయ అంశాలపై ఇరువురు విస్తృతంగా చర్చించినట్లు సమాచారం.

అలాగే జూన్ 5 నుంచి 21 వరకు ప్రధాన మంత్రి నరేంద్రమోది పాలనలో 12 సంవత్సరాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా "అమ్మ పేరుతో మొక్కలు నాటే" కార్యక్రమాన్ని సీఎం దృష్టికి పీవీఎన్ మాధవ్ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

మిగతా 2లో...

## హోంగార్డులకు గుడ్ న్యూస్.. రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** హోంగార్డులకు ఏపీ హోంశాఖ గుడ్ న్యూస్ తెలిపింది. వారికి రూ. 3 లక్షల రూ. 33 లక్షల వరకూ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించింది. ఈ మేరకు విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రాన్ని సైతం ప్రారంభించింది. ఈ కేంద్రాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రారంభించారు. హోంగార్డుల ఆరోగ్య భద్రతపై దేశంలోనే తొలిసారిగా ఈ పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ పథకం ద్వారా మొత్తం 3,140 మంది హోంగార్డులకు లబ్ధి చేకూరనుంది. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఈ బీమా సదుపాయాన్ని కల్పించనున్నారు.

మిగతా 2లో...




## ప్రజల ప్రాణాలే మాకు ముఖ్యం

- అధిక ఉష్ణోగ్రతలపై రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తత
- ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నచోట స్థానికంగా సెలవుల ప్రకటన
- రాష్ట్రంలో తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలపై సీఎం చంద్రబాబు సమీక్ష




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు, వడ గాల్పుల నేపథ్యంలో ప్రజారోగ్యం, వారి భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు నిరంతరం హెచ్చరికలు పంపాలని అధికారులకు సూచించారు. ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించాలని దిశానిర్దేశం చేశారు. తీవ్రస్థాయి ఎల్ నినో కారణంగా హీట్ వేవ్ తీవ్రత కూడా గణనీయంగా పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీగా ఉన్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. వడగాలుల నుంచి ఎలా రక్షించు కోవాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలని నిర్దేశించారు. ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మిగతా 2లో...

## లోపలి పేజీల్లో

### రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల




**న్యూఢిల్లీ :** దేశంలో పది రాష్ట్రాల్లోని 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీ కాలం మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దేశంలో మొత్తం 10 రాష్ట్రాల్లో 24 రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. జూన్ 1న ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపింది. జూన్ 1 నుంచి జూన్ 8 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని పేర్కొంది. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, జూన్ 11న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని తెలిపింది. జూన్ 18న ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు.

అదే రోజు కౌంటింగ్ నిర్వహించి.. ఫలితాన్ని ప్రకటిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటకలో నాలుగేసి స్థానాలకు, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో మూడేసి, జార్ఖండ్‌లో రెండు,

### ఎంఎస్ఎంఈలకు 'క్రెడిట్ లైన్' భరోసా



- ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్‌తో ఎంఎస్ఎంఈలను పటిష్టం చేసుకోండి
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ, ఆర్థిక సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో దేశీయ పరిశ్రమలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం "ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ 5.0"ను తీసుకురావడంపై రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా గుర్తింపు పొందిన బ్యాంకులు అందించే అదనపు క్రెడిట్ సదుపాయాలపై

## 'నో వెహికిల్ డే'లో ప్రత్యేక ఆకర్షణగా మంత్రి నిమ్మల



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణే ధ్యేయంగా 'నో వెహికిల్ డే' కార్యక్రమం రాష్ట్రంలో జోరుగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాలకొల్లు నుంచి విజయవాడ వరకు సాధారణ ప్రయాణికులతో కలిసి ఆయన రైలులో ప్రయాణించారు. అనంతరం రామవరప్పాడు నుంచి మంగళగిరి వరకు సుమారు 18 కిలోమీటర్ల మేర ఎండను సైతం లెక్కచేయకుండా సైకిల్ తొక్కుకుంటూ వెళ్లి అందరిలో స్ఫూర్తి నింపారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఇలా వరుసగా రెండో వారం కూడా నో వెహికిల్ డే పాటిస్తూ సైకిల్‌పై వెళ్లారు.

మిగతా 2లో...

## చిన్న తప్పులకు జైలు కాదు.. 'సమాజసేవ' శిక్ష




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో సమాజ సేవను(కమ్యూనిటీ సర్వీసు) శిక్షగా విధించే విధివిధానాలను ఆమోదిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. భారతీయ న్యాయసంహిత, నాగరిక సురక్ష సంహితల ఆధారంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన మార్గదర్శకాలను ఆమోదిస్తూ జీవో 108 ని రాష్ట్ర హోంశాఖ విడుదల చేసింది.

అందులో భాగంగా నేర స్వభావాన్ని బట్టి ఒకరోజు నుంచి 31 రోజులు,

మిగతా 3లో...

## హరిత సమరం - 2.5 కోట్ల విత్తన బంతులు పంపిణీ: పవన్ కల్యాణ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం హరిత సమరానికి శ్రీకారం చుట్టింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అటవీ శాఖ 2.5 కోట్ల విత్తన బంతుల పంపిణీకి సిద్ధమైంది. జూన్‌లో తయారీ, జులై-ఆగస్టులో చల్లేలా ప్రణాళికలు రూపొందించారు.

భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త

మిగతా 3లో...



## 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్



**ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :** పాకిస్థాన్, బంగ్లాదేశ్‌తో ఉన్న 6,000 కిలోమీటర్ల సరిహద్దును పటిష్టంగా మార్చడానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతాల జనాభా స్వరూపాన్ని మార్చే కుట్రలకు చెక్ పెట్టే విధంగా వచ్చే ఏడాదిలో 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టును ప్రారంభించనుంది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఢిల్లీలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) నిర్వహించిన వార్షిక రుస్తమ్జీ మెమోరియల్ సమావేశానికి హాజరయ్యారు. సరిహద్దు చొరబాట్లపై జీరో టాలరెన్స్ విధానాన్ని ప్రకటిస్తూ, ప్రతి అక్రమ వలసదారుడిని వెనక్కి పంపడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది.

బీఎస్ఎఫ్ ఏర్పడిన 60వ సంవత్సరంలో మేము ఈ స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాం. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను అభేద్యంగా మారుస్తామని బీఎస్ఎఫ్ దళాలకు నేను హామీ ఇస్తున్నాను. వచ్చే ఏడాదిలోగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి 'బలమైన భద్రతా గ్రిడ్'ను ఏర్పాటు చేయాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. స్మార్ట్ సరిహద్దుకు సాంకేతికత, డ్రోన్లు, రాడార్లు, స్మార్ట్ కెమెరాలు సహాయపడతాయి. ఒక సమస్యను నియంత్రించడం భద్రత కాదు.

మిగతా 2లో...

# ప్రజల ప్రాణాలే మాకు ముఖ్యం



(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 1349 హీట్ షెల్టర్లు, చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు సీఎంకు వివరించారు. 446 ట్రాఫిక్ జంక్షన్లలో వాహనదారులు, పోలీసులకు నీడ కల్పించేలా ఏర్పాట్లు చేశామని తెలియచేశారు. మరోవైపు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో నీటిని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

**పచ్చదనం పెంపుపై దృష్టి :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగు నీటి కొరత రాకుండా చూడాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. 2015లో బలమైన ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో 50.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని.. ఈ ఏడాదిలోనూ ఎల్ నినో ప్రభావంతో ఇప్పటి వరకూ 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు రాష్ట్రంలో నమోదు అయినట్టు అధికారులు వివరించారు. గడచిన మూడు రోజులుగా 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. భూగర్భ జలాలు పెరిగితే... పచ్చదనం పెరుగుతుందని... తద్వారా తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి కొంత మేర ఉపశమన లభిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. అన్నమయ్య జిల్లానే దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# మా బ్రాండ్ 'జాబ్ క్రియేషన్'..



(మొదటి పేజీ తరువాయి)

**ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్ నిర్మాణం :** ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్, డ్రోన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా, అధునాతన తయారీ వంటి రంగాల్లో 22 ప్రత్యేక గ్రోత్ క్లస్టర్లను నిర్మిస్తోంది. ఆధునిక ఆర్థిక వృద్ధి ఎకోసిస్టమ్స్, స్పెషలైజేషన్, ఆవిష్కరణల ద్వారానే సాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్, భారత ప్రభుత్వం కలిసి భవిష్యత్తు కోసం ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల ఎకో సిస్టమ్స్ ను నిర్మిస్తున్నాయి. సాజూజా నాయకత్వంతో మొట్టమొదటి సంభాషణ నాకు ఇప్పటికీ గుర్తుంది. ఢిల్లీలో ఒక టెలికాం ఆపరేటర్ల సంఘం సమావేశం సందర్భంగా జరిగింది. అది పునరుత్పాదక ఇంధనానికి సంబంధించిన సమావేశం కూడా కాదు. కానీ ఆరోజు ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను నిర్మించాలనే తమ ప్రణాళికల గురించి సాజూజా నాయకత్వం ఎంతో ఉద్వేగంగా మాట్లాడింది. వారి ఉద్దేశాన్ని నేను వెంటనే గ్రహించాను. రెన్యువబుల్ ఎనర్జీలో ఫలితాలను సాధించాలన్న సాజూజా సంస్థ దీర్ఘకాలిక ఆలోచన, వారి తపనను నేను పసిగట్టగలిగాను.

**స్థానిక సమాజంతో కలిసి ముందడుగు :** పంజాబ్ లీడర్‌షిప్ నేతృత్వంలో పనిచేస్తున్న ఢిల్లీకి చెందిన ఒక కంపెనీ ఆంధ్రప్రదేశ్ లో కార్యకలాపాలు నిర్వహించగలదా? అనే ప్రశ్న నాలో మెదిలింది. సాజూజా బృందం అమరావతికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని, నన్ను కలిశారు. క్షేత్రస్థాయిలో పనిచేయడానికి సిద్ధమై, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో రావడం నా ప్రశ్నకు జవాబు దొరికింది. సాజూజా బృందం చక్కగా స్థానిక సమాజం, ప్రజలతో మమేకమయ్యారు. క్షేత్రస్థాయిలో గ్రామస్థులు, రైతులు, స్థానిక యంత్రాంగం, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులతో కలిసికట్టుగా పనిచేశారు. వారు క్షేత్రస్థాయికి వచ్చి, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని, స్థానికుల సహకారంతో ముందుకు సాగారు. ఆ స్ఫూర్తే ఈ ప్రాజెక్టును విజయవంతం చేసింది.

**రికార్డువేగంతో ప్రాజెక్టు పూర్తి :** SAEL రూ. 3,000 కోట్ల పెట్టుబడి పెట్టి, 2,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో MHP1, MHP2 భారీ 300 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం 11 నెలల్లో వేగవంతంగా పూర్తయి రికార్డు సృష్టించింది. పంజాబ్, రాజస్థాన్‌లోని SAEL సొంత ప్లాంట్లలో తయారైన 12 లక్షలకు పైగా అధునాతన టాప్‌కాన్ బైఫేషియల్ సోలార్ మాడ్యూల్స్ ఏర్పాటుచేశారు.

**11లక్షల టన్నుల కర్బన ఉద్గారాల తగ్గుదల :** ఈ ఒక్క ప్రాజెక్ట్ ద్వారానే ఏటా సుమారు 11 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను నివారించవచ్చని అంచనా. ఇక్కడ ఉత్పత్తి అయ్యే స్వచ్ఛమైన విద్యుత్, సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాతో కుదిరిన 25 ఏళ్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం జాతీయ గ్రిడ్‌లోకి సరఫరా అవుతుంది. ఈ విద్యుత్ గుజరాత్‌తో సహా ఇతర రాష్ట్రాలకు కూడా ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కేవలం క్లీన్ ఎనర్జీని వినియోగించడమే కాదు, భారతదేశానికి ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదుగుతోంది. భారతదేశ హరిత ఇంధన విప్లవానికి నాయకత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. సాజూజా బృందం మొత్తానికి, ముఖ్యంగా పంజాబ్ నుండి వచ్చిన మన సోదర సోదరీమణులకు నేను చెప్పేది ఒక్కటే. "తుస్సీ కమాల్ కర్ దిట్టా... చక్ దే ఫట్టే!" ఆంధ్రప్రదేశ్ మిమ్మల్ని కుటుంబ సభ్యులుగా స్వాగతిస్తోంది. క్రమశిక్షణ, పట్టుదల, వేగంతో ఎలా సాధించగలమో మీరు ఆచరణాత్మకంగా నిరూపించారు.

**నిర్మాణ సమయంలోనే వెయ్యిమందికి ఉపాధి :** ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే 1,000 మందికి పైగా కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ-ఉపాధి లభించింది. వీరిలో 80 శాతం మంది స్థానికులే. వీరి ఆదాయాలు మెరుగయ్యాయి. చుట్టుపక్కల గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తరించాయి. అన్నింటికన్నా ముఖ్యంగా, దీర్ఘకాలిక లీజు ఒప్పందాల ద్వారా 760 మంది రైతులు, వారి కుటుంబాలు లబ్ధి పొందాయి.

**వ్యవసాయ వ్యర్థాల నుంచి విద్యుత్ :** రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ వ్యర్థాల నుండి దాదాపు 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేవి సాజూజా ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. ఇవి రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పిస్తాయి. పునరుత్పాదక ఇంధన రంగంలో ఇవి వేలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి.

**మరిన్ని పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాం :** SAEL బృందం వారి రాబోయే ఐపీవో ప్రయాణంలో, భారతదేశం అంతటా వారి భవిష్యత్ విస్తరణ ప్రణాళికలలో గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాం. నిరాటంకమైన కార్యకలాపాలు, భవిష్యత్ విస్తరణ కోసం మన స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖలన్నీ పూర్తి మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. SAEL సంస్థకు ఏ మద్దతు కావాలన్నా నేను ఒక్క వాట్సాప్ కాల్ దూరంలోనే ఉంటానని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, సేల్ కో-ఫౌండర్ ఓ డైరెక్టర్ సుఖ్ భీర్ సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఓ సీఈవో లక్షిత్ అవ్లా, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇంఛార్జ్ భూపేష్ రెడ్డి పాల్గొన్నారు.

# 'జీరో బడ్జెట్' ప్రకృతి వ్యవసాయమే లక్ష్యం

- **రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది**
- **పెనికలపాడులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి లోకేష్**
- **సమీకృత సేంద్రియ సాగు చేస్తున్న రైతు ద్వారకానాథ రెడ్డి కుటుంబంతో మాటామంతీ**



**జమ్మలమడుగు(జర్నలిస్ట్ ఫైల్) :** రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ సీఎం చంద్రబాబు లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప జిల్లాలో రెండు రోజు పర్యటనలో భాగంగా ముందుగా జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరు మండలం పెనికలపాడులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని మంత్రి లోకేష్ సందర్శించారు. సమీకృత సేంద్రియ సాగు చేస్తున్న రైతు మునగాల ద్వారకానాథ రెడ్డి, అతని కుటుంబ సభ్యులతో సంభాషించారు. ముందుగా సేంద్రీయ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు రైతు ద్వారకానాథ్ రెడ్డి, ఆయన సతీమణి రాఘవేంద్రవతిలు స్వాగతం పలికారు.

**17 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తున్న ద్వారకానాథ రెడ్డి కుటుంబం :** పెనికలపాడుకు చెందిన రైతు ద్వారకానాథ రెడ్డి, ఆయన సోదరుడు రమణారెడ్డిలు గత ఐదేళ్లుగా తమ ఉమ్మడి కుటుంబానికి చెందిన 17 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తున్నారు. పంటలు, పశుపోషణ, కోళ్లు, చేపల పెంపకం వంటి వాటిని ఒకదానికొకటి అనుసంధానం చేసి సమీకృత సేంద్రీయ సాగు చేస్తూ స్థిరమైన ఆదాయం అర్జిస్తున్నారు. తమ పొలంలో మామిడి, బత్తాయి, ఉసిరి, కొబ్బరి, చిన్న నిమ్మ, నేరేడు, జామ, మునగ, రామాఫలం, సీతాఫలం పంటల సాగుతో పాటు 250 వరకు నాటుకోళ్ల పెంపకం, 60 వరకు పొట్టేళ్లు, చేపల సాగు చేస్తున్నారు.

**సేంద్రియ సాగు పద్ధతులను అడిగి తెలుసుకున్న మంత్రి లోకేష్ :** ఈ సందర్భంగా రైతు ద్వారకానాథ రెడ్డి, అతని కుటుంబ సభ్యులతో మంత్రి సంభాషించారు. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడానికి గల కారణాలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామంలో 70 ఏళ్ల వయస్సున్న సేంద్రియ రైతు లక్ష్మీనారాయణను స్ఫూర్తిగా తీసుకుని తాము సేంద్రియ సాగు చేస్తున్నామని వివరించారు. మొదట ఒడిదొడుకులు ఎదుర్కొన్నా.. వ్యవసాయ అధికారుల ప్రోత్సాహంతో నిలదొక్కుకున్నామని చెప్పారు. వ్యవసాయ అధికారులు సేంద్రియ సాగులో మెళకువలపై తిరుపతిలో శిక్షణ అందించారని, బయో రీసెర్చ్ సెంటర్ కేటాయించారని తెలిపారు. తమ పొలంలోనే సహజ ఎరువులు, 32 రకాల జీవ వైవిధ్య గింజల తయారీ చేపట్టినట్లు వివరించారు. పురుగుమందులు, రసాయన ఎరువులు అవసరం ఇప్పుడు తమకు లేదన్నారు. పంట పెట్టుబడి తగ్గిపోవడంతో సమీకృత సేంద్రీయ సాగు ద్వారా నెలవారీ ఆదాయం పొందుతున్నామన్నారు. ఒక్క ఆవుతోనే 20 ఎకరాల వరకు సేంద్రియ సాగు చేపట్టవచ్చని తెలిపారు. 250 నాటుకోళ్ల పెంపకం ద్వారా పొలంలో కలుపు తీసే పనిలేదని, పురుగుమందుల అవసరం లేదని వివరించారు. తమ వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న మామిడి చెట్ల ద్వారా ఏడాదికి రూ.3 లక్షల నుంచి రూ.3.50 లక్షల వరకు ఆదాయం పొందుతున్నామని చెప్పారు. ప్రభుత్వ పరంగా మరింత సహకారం అందిస్తే ప్రకృతి వ్యవసాయంలో అద్భుతాలు చేయవచ్చని ధీమావ్యక్తం చేశారు.

**రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది :** ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ .. పంట పొలాల్లో అధిక రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం ద్వారా భూసారం దెబ్బతినడంతో పాటు రైతుకు సాగు పెట్టుబడి వ్యయం అధికమవుతోందన్నారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ సీఎం చంద్రబాబు గారి లక్ష్యమని వివరించారు. రాష్ట్రంలోని రైతులను సేంద్రియ సాగువైపు మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం కూడా ఇందుకు కృషిచేస్తోందని వివరించారు. చిరుధాన్యాల సాగును కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాయలసీమలో బిందు సేద్యానికి మరింత అండగా ఉంటున్నామని, గొలుసుకట్టు చెరువుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు స్థానిక రైతులను అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. దీంతోపాటు ప్రభుత్వం కూడా మద్దతుగా ఉంటుందన్నారు. వ్యవసాయ క్షేత్రం మొత్తం కలియతిరిగి వివిధ పంటల సాగును మంత్రి పరిశీలించారు. అనంతరం 32 లక్షల లీటర్ల సామర్థ్యమున్న నీటి కుంటను మంత్రి పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమీకృత సేంద్రియ సాగులో అద్భుతాలు సృష్టిస్తూ.. స్థిరమైన ఆదాయం పొందుతున్న మునగాల ద్వారకానాథ్ రెడ్డి, కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

సేంద్రియ పద్ధతిలో సాగుచేసిన మామిడిని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ రుచి చూశారు. అనంతరం రైతు ద్వారకానాథ రెడ్డి కుటుంబం మంత్రి లోకేష్ కు మామిడి పండ్లను బహుమతిగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి ఫోటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో రైతు మునగాల ద్వారకానాథ రెడ్డి, ఆయన సతీమణి రాఘవేంద్రవతి, ద్వారకానాథ రెడ్డి సోదరుడు రమణారెడ్డి, ద్వారకానాథ రెడ్డి మాతృమూర్తి నారాయణమ్మ, రమణారెడ్డి కుమారుడు విఘ్నేశ్వర్ రెడ్డి, కుమార్తె జ్యోతికా రెడ్డి పాల్గొన్నారు.

# అద్భుత నటుడు జగన్మోహన్ రెడ్డి

- **మతాల మధ్య చిచ్చుకు కుట్ర పన్నారు**
- **తప్పుచేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు**
- **గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తాం**
- **జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్**



**జమ్మలమడుగు(జర్నలిస్ట్ ఫైల్) :** అద్భుత నటుడు జగన్మోహన్ రెడ్డి అని, మతాల మధ్య చిచ్చుకు కుట్ర పన్నారని, తప్పుచేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం, దత్తలూరు వద్ద ఏర్పాటుచేసిన వేదికలో జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. కష్టకాలంలో పసుపుజెండాకు అండగా నిలబడిన వ్యక్తి భూపేష్ రెడ్డి. మాటలు తక్కువైనా చేతలు ఎక్కువ. జమ్మలమడుగు జోష్ అదిరిపోయింది. పౌరుషాల గడ్డ ఇది. పెన్నా నది నీళ్లలోనే తేడా ఉంది. జమ్మలమడుగు నియోజకవర్గంలో మూడు సాగునీటి ప్రాజెక్టులు, నాలుగు సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. గండికోటను, టీడీపీని ఎవరూ టచ్ చేయలేరు.

**మతాల మధ్య చిచ్చుకు కుట్ర పన్నారు :** ఉమ్మడి కడప జిల్లా ఎప్పుడూ టీడీపీకి అండగా నిలిచింది. గత ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నాం. కోటిమంది సభ్యులు టీడీపీ సొంతం. బడుగు, బలహీనవర్గాలను ప్రోత్సహించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. 2019-24 మధ్య అనేక ఇబ్బందులు పెట్టారు. కార్యకర్తలు తెగువ చూపారు. వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారు. జగన్ రెడ్డికి చీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇవ్వొచ్చు. అద్భుత నటుడు జగన్మోహన్ రెడ్డి. సినిమాల్లో నటిస్తే ఆస్కార్ అవార్డ్ వస్తుంది. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారు. ఇంకో చెల్లి తండ్రిని చంపి అన్యాయం చేశారు. సొంత జిల్లా ప్రజలను మోసం చేశారు. సొంత బాబాయిని లేపేసి నెపం మనపై నెట్టారు. గుండెపోటు కాదది.. గొడ్డలిపోటు. కోడికత్తి, గులకరాయి డ్రామా చూశాం. మొన్న కడప పట్టణంలో జరిగింది కూడా అదే కుట్ర. మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూశారు. తప్పుచేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు.

**చేసే పనులు చెప్పుకోవాలి :** కార్యకర్తే అధినేత అనేది టీడీపీ సిద్ధాంతం. నాడు, నేడు ఎప్పుడూ పార్టీకి కార్యకర్తలు అండగా నిలిచారు. పనిచేసే వారిని గుర్తించేందుకే మై టీడీపీ యాప్ తీసుకువచ్చాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. వృద్ధులకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ. 15వేల పెన్షన్ అందిస్తున్నాం. స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా రూ. 15వేల ఆర్థికసాయం అందిస్తున్నాం. 16వేల ఉపాధ్యాయ పోస్టులు, 6వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశాం. పది వేల ఉద్యోగాలకు సింగిల్ జాబ్ కేలండర్ విడుదల చేశాం. చేసే పనులు చెప్పుకోవాలి. పార్టీలో సంస్కరణల కోసం నేను పోరాడాను. సమస్యలు ఏవైనా ఉంటే అంతర్గతంగా పోరాడాలి. అలిగి ఇంట్లో కూర్చోకూడదు. 2019-24 మధ్య కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసులను తొలగిస్తున్నాం.

**రప్పా, రప్పా అంటే భయపడేవారు ఎవరూ లేరు :** రప్పా, రప్పా అంటే భయపడేవారు ఎవరూ లేరిక్కడ. మీ నాయకుడిని, వారి తండ్రిని చూశాం. రప్పా, రప్పాకు ఎండ్ కార్డ్ వేసే బాధ్యత నాది. రెడ్ బుక్ అంటేనే భయపడుతున్నారు. చివరకు ఎర్ర కారు చూసినా భయపడుతున్నారు. జగన్ రెడ్డిది బెంతాహై. మూడు రోజులు బెంగళూరు, మూడు రోజులు హైదరాబాద్, ఒకరోజు తాడేపల్లిలో ఉంటున్నారు. ఆయనకు సీసీడీ(క్రెడిట్ చోరీ డిజార్డర్) ఉంది. వైసీపీ కుట్రల అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

**గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తాం :** అనేక పరిశ్రమలు జమ్మలమడుగుకు వస్తున్నాయి. రాయలసీమ స్టీల్ ప్లాంట్ ను 2029 నాటికి పూర్తిచేస్తాం. గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తాం. కడప గడ్డపైనే మిషన్ రాయలసీమను ప్రకటించాం. లక్ష కోట్ల ఔట్ లే తో రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతాం. రాయలసీమలో కార్లు పరిగెత్తించాం. నేడు ఫైటర్ జెట్లు వస్తున్నాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. నేతలు మానవ సంబంధాలు పెంచుకోవాలి. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలను కలుస్తున్నాం. కూటమి మధ్య చిచ్చుకు వైసీపీ యత్నిస్తోంది. అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు సింప్లిసిటీ కోరుకుంటున్నారు. నేను రెండే కార్లను వినియోగిస్తున్నాను. నేతలు అహంకారం వీడాలి. జమ్మలమడుగుకు ఎంఎస్ఎంఈ కంపెనీలను తీసుకువస్తామని మంత్రి చెప్పారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలను కలిసి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎస్.సవిత, జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ సీహెచ్ భూపేష్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ఎమ్.రామకృష్ణ, కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వైఎస్ జుబులిలా, జోనల్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

మణిపూర్, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరంలో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.

**రాష్ట్రంలో పదవీకాలం ముగియనున్న ఎంపిలు వీరే**

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. జూన్ 21తో వైసిపి నుంచి ఎంపికైన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వాని, పిల్లి సుభాష్ చంద్రబోస్‌తో పాటు టిడిపి నుంచి ఎంపికైన సానా సతీష్ పదవీ కాలం ముగియనుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమిలోని పార్టీలకు 164 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. దాంతో ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు ఆయా పార్టీలు సొంతం చేసుకునే అవకాశం ఉంది..

## స్థానిక ఎన్నికల వ్యూహంపై యాక్షన్ ప్లాన్



(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించే అంశంపైనా చర్చ జరిగింది. గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

ఈ సమావేశంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ తదితరులు పాల్గొన్నారు.

## 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్



(మొదటి పేజీ తరువాయి)

దానిని మూలాల నుంచి నిర్మూలించడమే నిజమైన విధానం.

బీఎస్ఎఫ్ ఇప్పుడు చొరబాటుకు వ్యతిరేకంగా అదే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి. దేశంలోకి చొరబడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారిని భారతదేశం వెలుపలికి పంపిస్తామని అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. చొరబాటు, పశువుల అక్రమ రవాణా మార్గాలను గుర్తించి, వాటిని అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులు, జిల్లా కలెక్టర్లు, గ్రామ అధికారులతో నేరుగా సమన్వయం చేసుకుంటూ తమ నిఘా వ్యవస్థను విస్తరించాలని బీఎస్ఎఫ్‌ను కోరారు. బంగాల్, అసోం, త్రిపుర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటే ఈ భద్రతా వ్యవస్థను సులభతరం చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో హోం మంత్రిత్వ శాఖ త్వరలో సమావేశం కానుందని వివరించారు. గతంలో ప్రకటించిన ఉన్నత స్థాయి జనాభా మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందని తెలిపారు.

బీఎస్ఎఫ్ ఏర్పడిన నాటి నుంచి యావత్ దేశానికి సంపూర్ణ భద్రతను కల్పిస్తూ, దేశాన్ని ఆందోళన రహితంగా మార్చింది. 1965లో కేవలం 25 బెటాలియన్లతో ప్రారంభమైన బీఎస్ఎఫ్, ఇప్పుడు 27 లక్షల మంది సిబ్బందితో బలమైన దళంగా ఎదిగింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సరిహద్దు రక్షక దళంగా అవతరించడం ఎంతో గర్వకారణం. దేశంలోని అత్యంత కష్టతరమైన, సున్నితమైన రెండు సరిహద్దులను కాపాడుతూ బీఎస్ఎఫ్ ఎన్నడూ వెనుకాడలేదు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా చివరకు శత్రువు ఓటమిని చవిచూశాడు. మీరు ఎప్పుడూ భారతదేశాన్ని తలవంచనివ్వలేదు. జాతీయ భద్రత అనే ఈ బృహత్ నిర్మాణం మీ అకుంఠిత ధైర్యం, వీరత్వం, అత్యున్నత త్యాగాలపైనే దృఢంగా నిలబడి ఉంది." అని బీఎస్ఎఫ్‌ను అమిత్ షా కొనియాడారు.

## హోంగార్డులకు గుడ్ న్యూస్.. రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా

(మొదటి పేజీ తరువాయి)

అయితే తొలి విడుతగా మొత్తం 975 మంది హోంగార్డులకు ఆరోగ్య బీమాను అందించనున్నారు. ఈ బీమా పథకం కింద భర్త, భార్య, ఇద్దరు పిల్లల వరకు కవరేజ్ ఇస్తున్నారు. పోలీసు వారికి వర్తించే ఆరోగ్య భద్రత వీరికి వర్తించకపోవడం, వేతనాలు సైతం తక్కువగా ఉండటంతో ప్రభుత్వం, రాష్ట్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## 'నో వెహికిల్ డే'లో ప్రత్యేక ఆకర్షణగా మంత్రి నిమ్మల

(మొదటి పేజీ తరువాయి)

**ఒకే సైకిల్‌పై మంత్రి నిమ్మల, పల్లా శ్రీనివాస్:** మంత్రి నిమ్మల రామానాయుడు సైకిల్ యాత్ర తాడేపల్లికి చేరుకోగానే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి ఒకే సైకిల్‌పై కూర్చుని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. కేవలం ప్రచార ఆర్భాటాల కోసం కాకుండా, పర్యావరణ స్పృహను ప్రజల్లోకి తీసుకెళ్లడానికే తాము ఈ విధంగా వాహనాలను పక్కనబెట్టి ప్రయాణించామని నేతలు పేర్కొన్నారు.

**జగన్ మావిగన్ అంటే ప్రజలే భయపడుతున్నారు: మంత్రి**

మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాజకీయాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "జగన్ మావిగన్ (విధ్వంసక ధోరణి) చూసి కూటమి ప్రభుత్వం భయపడట్లేదు.. ఆయన్ను చూసి ప్రజలే భయపడుతున్నారు" అంటూ ఘాటుగా విమర్శించారు. కేవలం అధికారం కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని, హత్యా రాజకీయాలు చేయడం ఆయనకు అలవాటని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, గత ప్రభుత్వ పాలకుల వైఖరి మాత్రం ఇంకా మారలేదని నిమ్మల విమర్శించారు.

## ఎంఎస్ఎంఈలకు 'క్రెడిట్ లైన్' భరోసా



(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం గ్యారెంటీని ఇస్తుందని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 20.77 లక్షల మీఎస్ఎంఈ యూనిట్లు ఉన్నాయని... వీటిలో తయారీ రంగంలో 4.98 లక్షల యూనిట్లు ( 24 % ) - సేవా రంగంలో 10 లక్షల యూనిట్లు ( 48 %) - వ్యాపార కార్యకలాపాలలో 5.74 లక్షల యూనిట్లు ( 28 %) ఉన్నాయని మంత్రి తెలిపారు. ఇక ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ 5.0 వివరాల్లోకి వెళితే ఈ పథకంలో డిఫాల్ట్ (రుణం చెల్లించలేని పరిస్థితి) అయితే... సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 100 శాతం, నాన్ ఎంఎస్ఎంఈ రంగాలకు 90 శాతం వంకు క్రెడిట్ గ్యారెంటీ కవరేజీని అందిస్తారు. 2025-2026 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో ఉపయోగించిన అత్యధిక వర్కింగ్ క్యాపిటల్‌లో 20 % వరకు బ్యాంకుల ద్వారా పొందడానికి వీలుంటుంది. ఈ పథకం కింద ఒక్కో రుణగ్రహీతకు గరిష్టంగా రూ. 100 కోట్ల పరిమితి వరకు మాత్రమే అదనపు రుణం లభిస్తుంది. ఈ పథకం 31.03.2027 లోపు మంజూరై, 30 జూన్ 2027 నాటికి పంపిణీ చేసే రుణాలకు మాత్రమే వర్తిస్తుంది. బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థల్లో తమ రుణ ఖాతాలను సక్రమంగా చెల్లింపులు చేస్తున్న రుణగ్రహీతలు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఈ పథకాన్ని నేషనల్ క్రెడిట్ గ్యారెంటీ ట్రస్టీ కంపెనీ లిమిటెడ్ స్వయంగా నిర్వహించడమే కాకుండా పర్యవేక్షిస్తుంది. పశ్చిమాసియా యుద్ధ సంక్షోభ ప్రభావానికి గురైన ఎంఎస్ఎంఈలు ఈ సౌకర్యం ద్వారా రుణం పొంది తమ ఎంఎస్ఎంఈలను పటిష్టం చేసుకోవాలన్న మంత్రి కొండపల్లి. ఈసీఎల్‌జీఎస్ 5.0 పథకం తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్న తప్పులకు జైలు కాదు..

# 'సమాజసేవ' శిక్ష

(మొదటి పేజీ తరువాయి)

అలాగే 40 గంటల నుంచి 240 గంటల వరకు సమాజసేవ శిక్షలను న్యాయస్థానాలు విధించేందుకు ఇకపై వీలు కలుగుతుంది. ఆసుపత్రులు, మున్సిపాలిటీలు, జంతుప్రదర్శన శాలలు, పబ్లిక్ పార్కులు, ప్రభుత్వ విద్యాసంస్థలు, లైబ్రరీలు, పోలీసు ట్రాఫిక్ నియంత్రణ వంటి వాటిల్లో పనిచేయడాన్ని సమాజ సేవను శిక్షలుగా విధించేందుకు అవకాశం కల్పించారు.

తప్పు చేసిన వారిలో పరివర్తన: చిన్న చిన్న నేరాలకు జైలు శిక్షలకు బదులుగా సమాజసేవను శిక్షగా విధించే విధానం ఇప్పటికే పలు దేశాల్లో అమల్లో ఉంది. దీనివల్ల తప్పు చేసిన వారిలో పరివర్తన రావడంతో పాటు సమాజానికి మేలు జరుగుతుంది.

సేవలు అందించే ప్రదేశాలు : కోర్టుల ఆదేశాల మేరకు నేరస్థులు కింది విభాగాల్లో సేవలు అందించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
మున్సిపల్ కార్యాలయాలు, పారిశుద్ధ్య విభాగాలు
ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయాలు
పబ్లిక్ పార్కులు, జూ పార్కులు
ట్రాఫిక్ నియంత్రణ, సహాయక చర్యలు

శిక్షా కాలం : నేరం యొక్క తీవ్రతను బట్టి న్యాయస్థానాలు 1 రోజు నుంచి 31 రోజుల వరకు ఈ శిక్షను విధిస్తాయి. అలాగే రోజువారీగా 40 నుంచి 240 గంటల వరకు సమాజసేవ చేయాల్సి ఉంటుంది.

ఎలాంటి నేరాలు : చిన్న చిన్న దొంగతనాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడం, చిన్నపాటి గొడవలు వంటి కేసుల్లో ఈ శిక్షను విధిస్తారు. అలాగే పరువు నష్టం లాంటి మైనర్ కేసుల్లో మొదటిసారి దోషులుగా తేలిన వారికి ఈ శిక్షలను విధించే అవకాశం ఉంది.

ఎలాంటి సేవలు : దోషులుగా తేలిన వారు స్థానిక ఆసుపత్రులలో సహాయకులుగా పనిచేయడం, రోడ్లు, పబ్లిక్ పార్కులు శుభ్రపరచడం, వృద్ధులకు సహాయం చేయడం, మొక్కలు నాటడం, ట్రాఫిక్ నియంత్రణ, సహాయక చర్యలు వంటి పనులు చేయాల్సి ఉంటుంది.

ప్రధాన ఉద్దేశం : నేరస్థులలో పశ్చాత్తాపాన్ని కలిగించడం, వారిని సామాజిక బాధ్యత గల వ్యక్తులుగా మార్చడం, జైళ్లపై భారాన్ని తగ్గించడం ఈ విధానం యొక్క ముఖ్య ఉద్దేశం.

లాభాలు: దీని ద్వారా నేరస్థులకు జైలు వాతావరణం దూరమవుతుంది. అలాగే వారిలో సామాజిక బాధ్యత, పశ్చాత్తాపం పెంపొందుతాయి.

## హరిత సమరం - 2.5 కోట్ల విత్తన బంతులు పంపిణీ: పవన్ కల్యాణ్



(మొదటి పేజీ తరువాయి)

హరిత సమరానికి శ్రీకారం చుట్టింది. ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో అటవీ శాఖ 2.5 కోట్ల విత్తన బంతుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతోంది.

జూన్‌లో తయారీ – జులై–ఆగస్టులో చల్లింపు: పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విత్తన బంతుల తయారీ కార్యక్రమాలు జరగనున్నాయి. వర్షాకాలం సీజన్‌ను పూర్తిగా వినియోగించుకుంటూ జులై, ఆగస్టు నెలల్లో ఈ విత్తన బంతులను విస్తారంగా చల్లడానికి అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది.

3 రకాల పద్ధతులు: విత్తన బంతుల చల్లింపునకు 3 రకాల ప్రత్యేక పద్ధతులను ఉపయోగించనున్నారు. నేరుగా చల్లడం, అత్యాధునిక డ్రోన్ల సాంకేతికత ఉపయోగించడం, చేతులతో నాటడం చేస్తారు.

ప్రజా ఉద్యమంగా మార్చే యత్నం: ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రజా ప్రతినిధులు, పొదుపు సంఘాల మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, పాఠశాల, కళాశాల విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వాలంటీర్లతోపాటు రాష్ట్ర ప్రజలను, అన్ని వర్గాల ప్రతినిధులను ఇందులో భాగస్వామ్యం చేయనున్నారు.

'ప్రతి విత్తన బంతి – భవిష్యత్తుకు హామీ': అడవులలో జీవవైవిధ్యాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిణామాన్ని మెరుగుపరచడం, పచ్చదనాన్ని పెంచడం, వాతావరణ మార్పులను సమర్థంగా తట్టుకునేలా స్వచ్ఛమైన, పచ్చని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం ఈ హరిత ఉద్యమం ప్రధాన లక్ష్యమని అధికారులకు పవన్ దిశానిర్దేశం చేశారు. "మనం చల్లే ప్రతి విత్తన బంతి మన భవిష్యత్తుకు ఇచ్చే ఒక నమ్మకమైన హామీ" అని పేర్కొన్నారు. రాబోయే తరాల కోసం రాష్ట్రాన్ని మరింత పచ్చగా, ఆరోగ్యకరంగా, సుస్థిరంగా మార్చేందుకు అందరూ చేతులు కలపాలని పిలుపునిచ్చారు.

## వడదెబ్బకు పది మంది మృతి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఎండ, వడగాల్పులకు తాళలేక శుక్రవారం రాష్ట్రంలో పది మంది మరణించారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. వేర్వేరు ప్రాంతాల్లో మరో 50 మంది వరకు అస్వస్థతకు గురయ్యారు. రాజధాని ప్రాంతంలో పనులకు వచ్చిన కృష్ణా జిల్లా పెనమలూరు వాసి బాణావత్ వెంకటేశ్వర నాయక్ (40) తుళ్లూరులో మరణించారు. రాజధాని పనుల కోసం వచ్చిన పలువురు కూలీలు అస్వస్థతకు గురయ్యారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద గుర్తు తెలియని 60 ఏళ్ల మహిళ మరణించారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం ఎస్ సి కాలనీ కి చెందిన బత్తిని నరసింహారావు (78) అనే వృద్ధుడు గత రెండు రోజులుగా తీవ్రమైన ఎండల కారణంగా వడ దెబ్బకు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పల్నాడు జిల్లా ఈపూరులో ఎలినేని నరసింహారావు (69) శుక్రవారం ఇంటి ఆవరణంలో వడ గాల్పులకు గురై మరణించారు. నరసరావుపేట పట్టణంలోని చిత్రలాయ సెంటర్ వద్ద 30 ఏళ్ల వయస్సు గల వ్యక్తి చనిపోయి పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తెనాలి మండలం అంగలకుదురు–యడవల్లి రహదారిలో 45 ఏళ్ల మహిళ మరణించారు. నెల్లూరు జిల్లా కోట మండల పరిధిలోని గూడలి పంచాయతీ అరుంధతివాడ కు చెందిన యల్లసిరి. వెంకటేశ్వర్లు(47) రోజువారి కార్మికుడు. పనిచేస్తుండగా మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. మార్కాపురం జిల్లా కనిగిరి పట్టణంలోని మంగలి మాన్యం కు చెందిన వృద్ధుడు పున్నం నాగభూషణం (80) గురువారం వడదెబ్బకు గురై.. శుక్రవారం మరణించారు. ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (40) వడదెబ్బకు గురై మృతి చెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. బాపట్ల జిల్లా యద్దనపూడి మండలంలోని మున్నంగి వారి పాలెం గ్రామానికి చెందిన భవనం సురేష్ రెడ్డి (41) గురువారం మధ్యాహ్నం వడ దెబ్బకు గురై మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# ప్రభుత్వాసుపత్రుల్లో మందుల సరఫరా వ్యవస్థకు డిజిటల్ రూపం

- 'క్యూ ఆర్' కోడ్‌తో ప్రజలకే మందుల లభ్యత సమాచారం
- మందుల వినియోగ కాల పరిమితికి తగ్గట్టు 'అలర్ట్' మెసేజ్ లు
- రాష్ట్ర ఇ-ఔషధి (సాఫ్ట్వేర్) కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణ
- మంత్రి సత్య కుమార్ విజ్ఞప్తి మేరకు ఢిల్లీ నుంచి వచ్చిన ఉన్నతాధికారులు
- ఏపీఎస్ఎంఐడీసీ కార్యాలయంలో ప్రస్తుత విధానం అమలుతీరుపై ప్రత్యేక సమీక్ష



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్ ):**ప్రభుత్వాసుపత్రులకు మందుల సరఫరా, వినియోగ విధానంలో సమూల మార్పులు రాబోతున్నాయి. ప్రజలే నేరుగా సదరు ప్రభుత్వాసుపత్రుల్లో ఉన్న మందుల లభ్యత గురించి 'క్యూఆర్' కోడ్ ద్వార తెలుసుకునే విధానాన్ని తీసుకువచ్చే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది అలాగే మందుల వ్యవహారంలో ప్రతి ప్రక్రియ ఆన్లైన్లో నమోదు జరిగేలా, సంబంధిత పర్యవేక్షణ అధికారులకు సంక్షిప్త సందేశాల రూపంలో 'అలర్ట్' వెళ్లే విధంగా చర్యలు తీసుకోబోతున్నారు. ఈ మేరకు రాష్ట్రంలో 2014 నుంచి వినియోగిస్తున్న 'ఇ–ఔషధి' వ్యవస్థను పటిష్టం చేయబోతున్నారు. ఇందుకు సంబంధించిన కీలక సమావేశం మంగళగిరిలోని రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఇందులో ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఢిల్లీ నుంచి వచ్చిన సీ–డాక్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం**

రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా జరిగే కొనుగోళ్లకు అనుగుణంగా ప్రభుత్వాసుపత్రులకు మందుల సరఫరా 'ఇ–ఔషధి' (సాఫ్ట్వేర్) అప్లికేషన్ ఆధారంగా జరుగుతోంది. ప్రతి ఏటా మందులు సర్జికల్ కొనుగోళ్ల కోసం ప్రతి ఏటా సుమారు రూ. 800 కోట్ల వం–కు ప్రభుత్వం వ్యయం చేస్తుంది. ఇందులో రూ. 600 కోట్ల విలువైన మందులను ప్రభుత్వం ఉచితంగా పేద రోగుల కోసం ప్రభుత్వాసు త్రులకు సరఫరా చేస్తోంది. ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ, జిల్లా, బోధనాసుపత్రులు, ఇతర ప్రత్యేక ఆసుపత్రుల ఫార్మసిస్టులు, మెడికల్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్ల నుంచి వచ్చే ఇండెంట్ల ఆధారంగా 'ఇ–ఔషధి' ద్వారా అవసరమైన మందుల కోసం ప్రతిపాదనలు తయారవుతున్నాయి. వీటిని పరిశీలించిన అనంతరం టెండర్ల ద్వారా ఎంపిక చేసిన సంస్థలు సదరు జిల్లాల్లోని సెంట్రల్ డ్రగ్ స్టోర్లకు మందులను పంపుతున్నాయి. అవి అక్కడి నుంచి సదరు ప్రభుత్వాసుపత్రులకు సరఫరా అవుతున్నాయి. ఈ క్రమంలో జరిగే ప్రభుత్వాసుపత్రులకు జరిగే మందుల సరఫరా, వినియోగం, కాల వ్యవధి గుర్తింపు వంటి అంశాల్లో రకరకాల సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో 'ఇ–ఔషధి' వ్యవస్థను ప్రస్తుత అవసరాలు, అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతికతకు తగ్గట్లు పటిష్టం చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు.

**ప్రస్తుత విధానం అమలు తీరు పై సమీక్ష**

కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్సు కంప్యూటింగ్ (సీ–డాక్) ద్వారా విడివిడిగా ఏపీతో సహా 26 రాష్ట్రాలు, ఐదు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మందుల సరఫరా వ్యవస్థ పర్యవేక్షణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన ఇ- సాఫ్ట్వేర్లో తీసుకురానున్న మార్పులపై ఢిల్లీ నుంచి వచ్చిన సి–డాక్ నేషనల్ అసోసియేట్ డైరెక్టర్ సంషాద్ అన్సారీ, ప్రిన్సిపల్ టెక్నికల్ ఆఫీసర్ పార్థ పి. చటరాజ్, ప్రాజెక్టు మేనేజర్ ముస్తాక్ అహ్మద్ మంగళగిరిలోని apsmidc కార్యాలయంలో రాష్ట్ర సీ–డాక్ ముఖ్య ప్రతినిధి, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్ పి. అశ్విని, డ్రగ్ వింగ్ అధికారులు, జిల్లాల్లోని సెంట్రల్ డ్రగ్ స్టోర్ల పర్యవేక్షణ అధికారులు, సీనియర్ ఫార్మసిస్టుల్తో సమావేశమై ప్రస్తుత విధానంలో ఉన్న సానుకూలతలు, ప్రతికూలతల గురించి అడిగి తెలుసుకున్నారు. తీసుకురానున్న మార్పులు, చేర్పులపై సలహాలు, సూచనలు స్వీకరించారు. మంత్రి శ్రీ సత్య కుమార్ చొరవ తో వీరు ఢిల్లీ నుంచి వచ్చారు

**కీలక మార్పులు...!**

–సదరు ప్రభుత్వాసుపత్రుల్లో ఉన్న మందుల నిల్వల గురించి అక్కడి పనిచేసే ఫార్మసిస్టులు, మెడికల్ ఆఫీసర్లు మాత్రమే కాకుండా ప్రజలు కూడా 'క్యూ 'ఆర్' కోడ్ ద్వారా నేరుగా తెలుసుకునే సదుపాయాన్ని కల్పిస్తారు.

–మందులను నిర్ణీత కాలవ్యవధిలోనే ఉపయోగించే విధంగా కూడా 'ఇ–ఔషధి'లో 'అలర్ట్' విధానాన్ని తేబోతున్నారు. మందులను వినియోగించే కాల పరిమితిలో ముఖ్యంగా ఆరునెలల సమయంలోగా వాడాల్సిన (ఎక్స్పైరీ) గురించి ముందుగానే తెలుసుకునే విధానాన్ని తెస్తారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల (ఉప ఆరోగ్య కేంద్రాలు) నుంచి బోధనాసుపత్రుల వరకు సదరు ఆసుపత్రుల్లో మందుల నిల్వలు ఏ స్థాయిలో ఉన్నాయో ఎవరైనా తెలుసుకునే విధంగా 'డ్యాష్ బోర్డు'ను తయారు చేస్తారు. హోదా లు మందుల గురించి పూర్తి స్థాయిలో సమాచారాన్ని తెలుసుకునేందుకు 'గ్లోబల్ డ్యాష్ బోర్డు' తయారవుతుంది. రోగుల అవసరాలకు తగ్గట్లు మాత్రమే మందుల కొనుగోళు,, సరఫరా జరిగేలా, పారదర్శకంగా ఈ ప్రక్రియ ఉండేలా కూడా 'ఇ–ఔషధి'లో అవసరమైన **మార్పులు తేనున్నారు.**

ఆసుపత్రుల నుంచి అవసరాలకు తగ్గట్లు మాత్రమే మందుల డిమాండ్ (రిక్వైర్మెంట్) వచ్చే విధానానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

మందుల తయారీదారులు, పంపిణీదారులు టెండర్లలో ఒప్పుకున్న ప్రకారం మందులను ప్రభుత్వాసుత్రులకు తగిన సమయంలో పంపుతున్నారా? లేదా? అన్న వివరాలను రియల్ టైమ్ విధానంలో గమనించేలా 'ఇ–ఔషధి' వ్యవస్థను పటిష్టం చేయనున్నారు.

ఆయుష్ (ఆయుర్వేద, హోమియో, యూనాని) మందుల సరఫరా విధానాన్ని ఇ–ఔషధి పరిధిలోనికి తెచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నారు.

మనమిత్ర యాప్ లోనూ ప్రతి మందు నిల్వ గురించి తెలుసుకునే సదుపాయాన్ని కల్పించబోతున్నారు.

మందుల తయారీదారులు, పంపిణీదారులు సదరు సీడీఎస్లకు సరఫరా చేసిన వెంటనే ఆ సమాచారం తక్షణమే జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులకు అలర్ట్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

# మన బడి ఉండగా వేరే చోటుకు ఎందుకు దండగ!

- కాకుమాను మండలంలో విద్యాశాఖ సిబ్బంది గ్రామాలలో పర్యటన
- ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించాలంటూ అవగాహన
- విశేషంగా కృషి చేస్తున్న ఎం ఈ ఓ లు కెనెడి, విజయ భాస్కర్ లు



**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):**ఊరిలో ఉన్నత ప్రమాణాలతో బోధించే హైస్కూలు ఉండగా వేరే ప్రాంతాల్లోని ప్రయివేటు పాఠశాలలకు వెళ్లడం ఎందుకు దండగ అని వాటిల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు నచ్చజెప్పుతున్నారు .కాకుమాను మండలంలో ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించేందుకు మండలం విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులు తో కలిసి గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు ప్రభుత్వ బడులలో అందిస్తున్న సౌకర్యాల గూర్చి ఇంటింటికి వెళ్తు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం లలో భాగంగా మండలం పరిధిలోని కొండపాటూరు గ్రామంలో జడ్పీ పాఠశాల సిబ్బంది శుక్రవారం గ్రామం లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

తత్ఫలితంగా తమ పిల్లలను మన ఊరి హైస్కూల్లోనే చేర్చుతామని విద్యార్థుల తల్లి తండ్రులు హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరులో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు శుక్రవారం సాయంత్రం ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడిని తీర్చిదిద్దేలా, వంద శాతం నమోదు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు వీధుల్లో ప్రచారం చేశారు. దేశంలో ఆయిల్ కొరత కారణంగా ప్రయివేటు స్కూళ్ల బస్సులు వాటి చార్జీలు పెంచుతారన్నారు. అందువల్ల ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం "తల్లికి వందనం" పేరుతో కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నా, ఒక్కొక్కరికి సంవత్సరానికి 15,000 చొప్పున వారి తల్లుల ఖాతాల్లో జమ చేస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికీ ఉచితంగా మూడు జతల కొత్తగా రూపొందించిన యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బెల్ట్ షూలు, బ్యాగు తదితరాలను అందిస్తారని చెప్పారు. ప్రయివేటు స్కూళ్ల మోజులో డబ్బులు వృధా చేసుకోనవద్దని, అంతకంటే నాణ్యమైన ఉచిత విద్య మన హైస్కూల్లోనే అందనుందని తెలిపారు. టి డి ప్రసాస్ మాట్లాడుతూ కాటూరి మెడికల్ కాలేజీ హాస్పిటల్ అధినేత కాటూరి సుబ్బారావు డిపాజిట్ చేసిన కోటి రూపాయల నిధులతో నూతన హైస్కూలు భవనాన్ని అన్ని హంగులతో నిర్మిస్తున్నందున చదువులు మరింత మెరుగ్గా సాగుతాయని చెప్పారు. నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ ఆర్. అన్నపూర్ణ, వి. రవికుమార్, సీహెచ్. ప్రమీలాదేవి, ఆర్. రాజేశ్వరి, పి. పోతురాజు, ఆర్. వెంకటేశ్వర్లు, జి. స్వామి అయ్యప్ప, ఎం. అంకిరెడ్డి, షర్మిలా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం

- సెలెక్టివ్ విమర్శకుడిగా మారారు: తాడువాయి రామకృష్ణ



**హైదరాబాద్, (జర్నలిస్ట్ ఫైల్ ):** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'బొద్దింక'తో పోల్చిన నటుడు ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ తాడువాయి రామకృష్ణ ఈ సందర్భంగా తీవ్రంగా స్పందించారు.

ప్రకాష్ రాజ్ నుండి ఇది ఊహించనిది కాదని, ఆయన పూర్తిగా 'సెలెక్టివ్' విమర్శకుడిగా మారారని తాడువాయి రామకృష్ణ విమర్శించారు. దేశ ప్రధానిని బొద్దింకతో పోల్చిన నోరు, దేశ వ్యతిరేక శక్తులపై ఎందుకు మౌనంగా ఉంటుందని ఆయన నిలదీశారు. హిందువుల మనోభావాలు దెబ్బతిన్నప్పుడు ప్రకాష్ రాజ్ భావ ప్రకటనా స్వేచ్ఛ నిద్రపోతుందని వ్యాఖ్యానించారు.

విమర్శకు హద్దు ఉంటుందని, పాలసీ తప్పు అనడం, పాలన సరిగా లేదని చెప్పడం వరకు అందరూ మద్దతిస్తారని తాడువాయి పేర్కొన్నారు. కానీ తినే తిండిపై, వ్యక్తిగత అలవాట్లపై అంత నీచంగా మాట్లాడటం ఒక సీనియర్ నటుడి స్థాయికి తగదని ఆయన ఆక్షేపించారు.

ప్రకాష్ రాజ్ అనుసరిస్తున్న సీజేపీ అకౌంట్ లక్ష్యం దేశాన్ని విడదీయడమేనని తాడువాయి ఆరోపించారు. ఒక నటుడిగా ప్రజలను కలపాలే తప్ప విడదీయకూడదని హితవు పలికారు.

మోదీను బొద్దింక అనడం కేవలం ఒక వ్యక్తిని అనడం కాదని, ఆయనకు ఓటేసిన కోట్లాది మంది సామాన్య భారతీయులను అవమానించడమేనని తాడువాయి రామకృష్ణ స్పష్టం చేశారు. ఆ అవమానాన్ని బీజేపీ మరచిపోదని హెచ్చరించారు.

## నేడు చిత్తూరు జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

- కండ్రిగలో జరిగే 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :**ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9:00 గంటలకు అమరావతి క్యాంపు ఆఫీసు నుంచి బయలుదేరి ఉదయం 11:00 గంటలకు యాదమర్రి మండలం కండ్రిగ గ్రామం చేరుకుంటారు. మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రజా వేదికలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:35 గంటలకు సంతగేటు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను తెలుసుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 2:20 గంటలకు సంతగేటు దగ్గర నిర్వహించే క్యాడర్ సమావేశంలో పాల్గొని పార్టీ కార్యకర్తలకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 4:00 గంటలకు తిరిగి ప్రయాణమై అమరావతికి చేరుకుంటారు.

## వేంకటేశ్వర స్వామి కిరీటం వెనక్కి - వివాదానికి తెర

**గుడివాడ (జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ కిరీటం మాయం కేసు ఓ కొలిక్కి వచ్చింది. తాకట్టు వ్యాపారి వద్ద ఉన్న కోటి రూపాయల విలువైన స్వర్ణ కిరీటాన్ని ఆలయ కమిటీ సభ్యులు వెనక్కి తీసుకున్నారు. ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలో మీడియా ముందు కిరీటాన్ని ప్రదర్శించారు.



కృష్ణా జిల్లా గుడివాడలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన స్వర్ణ కిరీటం వ్యవహారం సద్దుమణిగింది. తాకట్టు వ్యాపారి వద్ద ఉన్న సుమారు కోటి రూపాయల విలువ చేసే కిరీటాన్ని దేవస్థానం కమిటీ సభ్యులు విడిపించారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపం ప్రాంగణంలో మీడియా సమక్షంలో ఈ కిరీటాన్ని బయటపెట్టారు.

సంప్రోక్షణ తర్వాత అలంకరణ: కిరీటానికి సంప్రోక్షణ నిర్వహించి స్వామివారికి అలంకరిస్తామని దేవస్థానం కమిటీ ఛైర్మన్ పోకూరి మోహనరావు తెలిపారు. దాతల కుటుంబ సభ్యులతో చర్చించిన అనంతరం స్వామివారికి కిరీటధారణ చేయిస్తామని ఆయన వివరించారు.

తొలుత బుకాయింపు – తర్వాత అంగీకారం: కిరీటం తాకట్టు పెట్టలేదని మొదట కమిటీ సభ్యులు బుకాయించారు. మీడియా ప్రతినిధులు ఆధారాలు చూపించడంతో "ఇది మా కుటుంబ వ్యవహారం మీడియాకు సంబంధం లేదు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పెద్దలు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది.


కల్యాణ మండపం కోసమే తాకట్టు: కల్యాణ మండపం నిర్మాణానికి నిధుల అవసరమని, దీని కోసమే కిరీటాన్ని తాకట్టు పెట్టినట్లు కమిటీ ఛైర్మన్ మోహనరావు అంగీకరించారు. "పొరపాటు జరిగింది.. మన్నించండి" అంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. జరిగిన ఘటనను ఇక్కడితో ముగించాలని కోరారు.

దాతల ఆవేదనతో వెలుగులోకి: 2025లో వెంకటేశ్వరస్వామికి 461 గ్రాముల బంగారు కిరీటం బహూకరించినట్లు మాటూరి సుబ్బారావు, లక్ష్మీకుమారి దంపతులు తెలిపారు. అయితే కిరీటం స్వామివారికి అలంకరించమని అడుగుతుంటే బ్యాంకులో భద్రపరిచామని పాలక వర్గ సభ్యులు చెబుతున్నారని తెలిపారు. ప్రత్యేక సందర్భాల్లో కూడా అలంకరించకపోవడంతో అనుమానంతో ఆరా తీయగా అసలు విషయం బయటపడిందని దాతలు ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దేవస్థానం కమిటీ అధ్యక్షుడు మోహనరావు, ఇతర సభ్యులతో కలిసి కిరీటాన్ని రూ. 38 లక్షలకు మార్వాడీ కొట్టులో తాకట్టు పెట్టినట్లు తేలిందని బాధితులు ఆరోపణలు చేశారు. భక్తులిచ్చిన కానుకలతో ఆలయ కమిటీ వారు వ్యాపారం చేస్తున్నారని ఇటీవల దాతలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు.

## పులి దాడిలో నలుగురు మహిళలు మృతి

**చంద్రపూర్ (మహారాష్ట్ర) :** తునికాకు (బీడి ఆకు) కోసం వెళ్ళి నలుగురు మహిళలు ప్రాణాలు పోగొట్టుకున్న విషాదం మహారాష్ట్రలోని చంద్రపూర్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ఘటనతో గ్రామస్తులు తీవ్ర భయందోళనలకు గురవుతున్నారు. చంద్రపూర్ జిల్లాలోని సిందెవాహి తాలుకాలో గుంజెవాహి–పవనాపూర్ ఏరియాలో జరిగింది. మరణించిన మహిళలను కవితా దాదాజి మహుర్లె (45), అనితా దాదాజీ మహుర్లె (46), సంగీతా సంతోష్ చౌదరి (40), సునీతా కౌశిక్ మహుర్లె (33)గా గుర్తించినట్లు అటవీ శాఖాధికారులు తెలిపారు. వీరందరూ కూడా గుంజెవాహి గ్రామస్తులే. వేటాడేందుకు దట్టమైన పొదల్లో పులి మాటు వేసి వున్నందున ఈ ఆకస్మిక దాడిలో నలుగురూ అక్కడికక్కడే మరణించారు. ఈ దాడి నుండి తప్పించుకున్న మరో యువతి పరుగెత్తుకుంటూ వెళ్లి గ్రామస్తులకు సమాచారం తెలియచేసింది. గ్రామానికి చెందిన 13మంది మహిళలు ఒక బృందంగా ఏర్పడి తునికాకు ఏరుకోవడానికి అటవీ ప్రాంతంలోకి వెళ్ళారు. ఈ ఘటనతో ఆ ప్రాంత ప్రజలు భీతిల్లుతున్నారు. అటవీశాఖాధికారులు అలసత్వం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబలకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఇకపై జాగ్రత్తగా ఉంటా: అధిష్టానానికి ఎమ్మెల్యే థామస్ వివరణ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** తాను చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్ అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. తన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగడంతో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు అక్కడి వెళ్లిన ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు, తాను మాట్లాడిన మాటల వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని పల్లాకు థామస్ వివరించారు. తాను ఉద్దేశపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. కొన్ని వర్గాలు తన మాటలను పూర్తిగా వక్రీకరించాయని చెప్పారు. తప్పుడు కోణంలో ప్రచారం చేయడం వల్లే ఈ వివాదం ఇంత పెద్దదైందని పల్లా శ్రీనివాసరావు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే ఆలోచన తనకు ఎంతమాత్రం లేదని చెప్పారు.

**ఇకపై జాగ్రత్తగా ఉంటా :** భవిష్యత్తులో ఇటువంటి వివాదాలకు తావివ్వకుండా మరింత అప్రమత్తంగా ఉంటానని, ప్రజాప్రతినిధిగా మాట్లాడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటానని ఎమ్మెల్యే థామస్ హామీ ఇచ్చారు. తాను ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగానే ఉంటానని, పార్టీ నాయకత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.

## విమర్శలకు అభివృద్ధి తోనే సమాధానం: జగిత్యాల 'ప్రజాసేవకుడు' ఎమ్మెల్యే సంజయ్ కుమార్!



**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలేటి జలంధర్**

**రాయికల్, మే 22 (జర్నలిస్ట్ ఫైల్):** రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమే అయినప్పటికీ, వాటిని సవాల్‌గా తీసుకుని అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతున్న నాయకుడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అని యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు ఏలేటి జలంధర్ అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తున్న తీరు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రతిపక్షాలు ఎంతగా టార్గెట్ చేసినా, రాజకీయ విమర్శలు చేసినా వాటికి మాటలతో కాకుండా అభివృద్ధితోనే ఎమ్మెల్యే సమాధానం ఇస్తున్నారని పేర్కొన్నారు. పదవిని అధికారం కోసం కాకుండా ప్రజాసేవ కోసం వినియోగిస్తున్న అరుదైన నాయకుల్లో సంజయ్ కుమార్ ఒకరని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను స్వయంగా తెలుసుకుంటారని, నియోజకవర్గంలో పర్యటనలు, అభివృద్ధి పనుల సమీక్షలు, ప్రజా దర్బార్‌లు, కార్యకర్తల సమావేశాలతో రాత్రివేళల వరకు విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్నారని చెప్పారు. రోడ్ల విస్తరణ, మౌలిక వసతులకల్పన, నిరుపేదలకు సంక్షేమ పథకాల అందజేత, విద్యా-వైద్య రంగాల బలోపేతం వంటి కార్యక్రమాలతో జగిత్యాల అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి పనిచేస్తున్నారని జలంధర్ వివరించారు. రాజకీయ వివాదాలకు దూరంగా ఉంటూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గ ప్రగతినే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సంజయ్ కుమార్‌కు ప్రజల్లో విశేష ఆదరణ ఉందన్నారు.

## రైతులకు పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన. ఏవో శ్రీకాంత్



**పెగడపల్లి, మే 22 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా పొలాస పరిశోధన శాస్త్రవేత్త సుజాత రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలో అవసరం మేర యూరియా వినియోగం, వరి పంటలో తీసుకోవాల్సిన మెలకువలను, డిమాండ్ లో ఉన్న సన్న వరి రకాల సాగుపై,పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, నిర్దేశించిన పురుగు, తెగుళ్లు,కలుపు,మందుల వాడకంలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి పచ్చిరొట్ట పంటల సాగు నేల ఆరోగ్యం వంటి వివిధ అంశాలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ వానాకాలం నుండి యూరియా బుకింగ్ యాప్ ద్వారా అందించడం జరుగుతుంది. పంట కొయ్య కాలు తగలబెట్టకుండా కలియ దున్నాలి అని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి గ్రామ సర్పంచ్ అరుణ -శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, డైరెక్టర్లు విజయభాస్కర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అండగా వ్యాల్ల హరీష్ రెడ్డి



**-ఎండ తీవ్రతనుతట్టుకునేందుకు టవల్స్, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ**

**రామ్ మందిర్ ఏరియా, మే 22 (జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ శివారులోని రామస్వామి కుంట చెరువులో కొనసాగుతున్న ఉపాధి హామీ పూడికతీత పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను ఆత్మీయంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వేసవి తీవ్రత మధ్య కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన హరీష్ రెడ్డి, పనులను మధ్యాహ్నం వేడి పెరగకముందే పూర్తి చేసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళా కూలీలతో మాట్లాడి వేతనాలు, పనుల పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ చర్యలపై వివరాలు తెలుసుకున్నారు.కూలీలకు ఎండ నుంచి ఉపశమనం కలిగించేలా సుమారు 250 మందికి టవల్స్ పంపిణీ చేయగా, దాహార్తి తీర్చేందుకు 500 మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం కూలీలతో కలిసి కొద్దిసేపు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని వారికి ప్రోత్సాహం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద స్రవంతి-శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య-మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం నాయకులు మెరుగు రమేష్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కోల మధుకర్, గోలి ప్రకాష్, తరుణ్, జాహెద్ పాషా, అల్లి గణేష్, కడర్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం లేక.. పెళ్లి కాక మనస్తాపం

**-యువకుడి ఆత్మహత్య**



**రాయికల్, (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన మంగళారపు లక్ష్మణ్ (29) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థిరమైన ఉద్యోగం లేకపోవడంతో పాటు పెళ్లి సంబంధాలు కుదరక కొంతకాలంగా తీవ్ర మనస్తాపానికి గురైన లక్ష్మణ్ జీవితంపై విరక్తి చెంది బుధవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడి తండ్రి మంగళారపు లింగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ దేవేందర్ తెలిపారు

# తెలంగాణ కార్మికులకు శుభవార్త -- కనీస వేతనాల పెంపు

**-జూన్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త వేతనాలు**



**రామ్ మందిర్ ఏరియా, మే 22 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ రాష్ట్రంలోని సుమారు కోటి 11 లక్షల మంది కార్మికులకు శుభవార్త అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. పెంచిన వేతనాలు జూన్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ కార్మికులను అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్ అనే నాలుగు విభాగాలుగా వర్గీకరించి కనీస వేతనాలను సవరించినట్లు తెలిపారు. అలాగే అర్బన్, రూరల్ విధానానికి బదులుగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల ఆధారంగా మూడు జోన్లుగా విభజించి వేతనాలు నిర్ణయించనున్నట్లు పేర్కొన్నారు.కొత్త వేతనాల ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికుల వేతనం ?12,750 నుంచి 16 వేల వరకు, సెమీ స్కిల్డ్ కార్మికుల వేతనం 13,592 నుంచి 17 వేల వరకు పెంచనున్నట్లు తెలిపారు. స్కిల్డ్ కార్మికులకు ?18,500 వరకు, హైలీ స్కిల్డ్ కార్మికులకు 20 వేల వరకు వేతనాలు పెంచుతున్నట్లు వెల్లడించారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం కార్మికుల వేతనాల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విమర్శించిన ముఖ్యమంత్రి, ఈకారణంగా రాష్ట్రంలోని లక్షలాది కార్మికులు నష్టపోయారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి కార్మిక సంఘాలు, యాజమాన్యాలు, ఇతర వర్గాలతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెల పెరుగుదల వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.అలాగే రాష్ట్రంలో స్కిల్ లేబర్ కొరత ఉన్న నేపథ్యంలో యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విదేశాలకు ఉపాధి కోసం వెళ్లే కార్మికులు మోసపోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడమే కాకుండా వారి కుటుంబాలకు 5 లక్షల పరిహారం అందిస్తున్నామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. త్వరలో కార్మికుల సంక్షేమానికి మరిన్ని మంచి నిర్ణయాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

## రచ్చగుట్ట మట్టి తవ్వకాలపై బీఆర్ఎస్ ఆందోళన



**-సహజ వనరుల దోపిడీకి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే పై వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపణలు**

**రామ్ మందిర్ ఏరియా, మే 22 (జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ శివారులోని రచ్చగుట్ట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని, దీనికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సహకరిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన రచ్చగుట్ట ప్రాంతాన్ని సందర్శించి జరుగుతున్న తవ్వకాల పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ, రచ్చగుట్టపై ఎలాంటి తవ్వకాలు చేపట్టవద్దని కోర్టు స్టే ఉన్నప్పటికీ అధికార అండదండలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని విమర్శించారు. గతంలో లింగాపూర్ సమీపంలోని గుట్టను కూడా ఇదే విధంగా దోచుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం లారీల ద్వారా మట్టిని తరలిస్తూ రోడ్డు విస్తరణ పనులకు వినియోగిస్తున్నారని తెలిపారు.ఇప్పటికే కోట్ల రూపాయల విలువైన మట్టిని అక్రమంగా తరలించారని పేర్కొంటూ, మైనింగ్ శాఖ లేదా గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే ఈ తవ్వకాలు కొనసాగుతున్నాయని అన్నారు. సహజ వనరులను విచక్షణారహితంగా వినియోగించడం వల్ల భవిష్యత్తులో పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన ప్రజాప్రతినిధులే సహజ సంపదను దోచుకోవడం బాధాకరమని మండిపడ్డారు. వెంటనే తవ్వకాలను నిలిపివేసి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయపరంగా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్న హరీష్ రెడ్డి, అధికారులు స్పందించకపోతే రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద స్రవంతి-శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య-మధుకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్ యాదవ్, మెరుగు రమేష్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కోల మధుకర్ పటేల్, గోలి ప్రకాష్, గుడి రమేష్ రెడ్డి, తరుణ్, జాహెద్ పాషా, అల్లి గణేష్, కడర్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



**-రామగుండంలో కాంగ్రెస్ నాయకుల నివాళి కార్యక్రమం**

**రామ్ మందిర్ ఏరియా, మే 22 (జర్నలిస్ట్ ఫైల్) :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రామగుండంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రామగుండం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జీఎం కాలనీ మూలమలుపు వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ మహంకాళి స్వామి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో బీసీ విభాగం కార్పొరేషన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ గట్ల రమేష్‌తో పాటు మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు.భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక యుగంలోకి తీసుకెళ్లిన దూరదృష్టి నాయకుడిగా రాజీవ్ గాంధీని కొనియాడారు. యువతకు కొత్త అవకాశాలు, సాంకేతిక రంగానికి కొత్త దిశను చూపిన నాయకుడిగా ఆయన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు ధూళికట్ట సతీష్, మాటూరి సత్యప్రసాద్, నాయకులు గడ్డం శ్రీనివాస్, గంగ శ్రీనివాస్, బెంద్రం రాజిరెడ్డి, కల్వల రంజిత్, ఈదునూరి హరిప్రసాద్, ఓదెలు యాదవ్, బాలరాజ్ కుమార్, అనుమ సత్యనారాయణ, కనుకుంట్ల అశోక్, శరత్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు





**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి**

**పెగడపల్లి, మే 22 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో గల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కడారి తిరుపతి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, యువతకు అవకాశాలు కల్పనలో ఆయన చూపిన దూరదృష్టి దేశానికి మార్గదర్శనమని, ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కష్టపడి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, డైరెక్టర్లు విజయభాస్కర్, కిషన్, సర్పంచ్ లు అరుణ- శ్రీనివాస్, రమేష్ నాయక్, ఉప సర్పంచ్ రాజేందర్, శ్యామ్ సుందర్ రెడ్డి, మండల నాయకులు మల్లారెడ్డి, తిరుపతి, రవి నాయక్, అంజయ్య, మల్లేశం, రాజేందర్, మహేందర్, జలపతి, నవీన్ కుమార్, రామాంజనేయులు వెంకటరమణ, వంశీధర్ రావు, ఎల్లయ్య, తిరుపతిరెడ్డి, రాంరెడ్డి, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీడీకే-11 ఇంక్లైన్ గనిపై మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశం





**-ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని జీఎం లలిత్ కుమార్ సూచన**

**రామ్ మందిర్ ఏరియా, మే 22 (జర్నలిస్ట్ ఫైల్) :** సింగరేణి సంస్థ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధన దిశగా రామగుండం ఏరియా-1 పరిధిలోని జీడీకే-11 ఇంక్లైన్ గనిపై బుధవారం మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ హాజరై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, గనుల్లో భద్రతా ప్రమాణాలు, 2026-27 ఆర్థిక సంవత్సర ప్రణాళికలు, మార్కెట్ సవాళ్లపై వివరించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, నెలవారీ లక్ష్యాల సాధనకు రూపొందించిన ప్రణాళికలపై చర్చించారు.జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ గనిలో ఎల్‌హెచ్‌డీ (LHD), ఎస్‌డీఎల్ (SDL), కంటిన్యూస్ మైనర్ (Continuous వీఆఅవతీ) వంటి ఆధునిక యంత్రాల ద్వారా పనులు కొనసాగుతున్నప్పటికీ లక్ష్యానికి అనుగుణంగా పూర్తి స్థాయి ఉత్పత్తి రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులు, కార్మికులకు సూచించారు.సమావేశం అనంతరం ఉద్యోగులతో ముఖాముఖి నిర్వహించిన జీఎం గారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు పలు సాంకేతిక, పరికరాల సమస్యలను ప్రస్తావించగా, వారం రోజుల్లోగా అవసరమైన సామాగ్రిని అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.యంత్రాల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకుంటూ నిర్దేశిత పని గంటల పాటు నిరంతరాయంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జీఎం సూచించారు. దీనికి స్పందించిన కార్మికులు అవసరమైన పరికరాలు అందిస్తే పూర్తి సామర్థ్యంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఏజీఎం ఐఈడీ ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, అధికారులు రాజన్న, బ్రహ్మాజీరావు, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్, గని మేనేజర్ బి. మల్లేష్, ఫిట్ ఇంజనీర్ రాందాస్, సంక్షేమ అధికారి రవీందర్‌తో పాటు పెద్ద సంఖ్యలో గని ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరైన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



న్యూఢిల్లీ,మే 22 (జర్నలిస్ట్ ఫైల్): క్రూడాయిల్, సహజవాయువు ఉత్పత్తులు,ధరలు వినియోగదారులకు మరింత అందుబాటులో ఉండేవిధంగా అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యుడిగా కొనసాగుతున్న ఎంపీ రవిచంద్ర ఇందుకు సంబంధించి గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని అనెక్స్ లో స్థాయీ సంఘం ఛైర్మన్ తట్కారే సునీల్ దత్తాత్రే అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నది.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన సేవలందించడమే మన ముందున్న ప్రధాన కర్తవ్యం అన్నారు.పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్,వాటి సంబంధిత ఉత్పత్తుల కొరత కారణంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడడంతో తాను వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి తెలుగు రాష్ట్రాలలో సరఫరా మెరుగుపర్చడం జరిగిందని వివరించారు.పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు తరచూ పెరగడం వల్ల రవాణా ఛార్జీలు, నిత్యావసరాలు,పండ్లు, కూరగాయల ప్రభావం పడుతుతున్నదని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.పెట్రోల్,డీజిల్ నిల్వల్ని దిగుమతి,రవాణా,సరఫరా చేసే సందర్భాలలో వ్యర్థం కాకుండా, ప్రమాదాలు చోటు చేసుకోకుండా, ఇబ్బడిముబ్బడిగా ధరలు పెరగకుండా పటిష్టమైన పర్యవేక్షణ, నియంత్రణ అవసరమని ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

## స్వర్ణనంది పురస్కార గ్రహీత మందాను సత్కరించిన ఆకుల గాంధీ







ఖమ్మం, మే 22(జర్నలిస్ట్ ఫైల్): ఖమ్మం నగర వాస్తవ్యులు,ప్రముఖ సామాజిక సేవకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, పాత్రికేయులు మందా వెంకటేశ్వర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి స్వర్ణనంది పురస్కారం అందించి గౌరవించింది.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ ప్రాంగణంలో వెంకటేశ్వర్లు-సుశీల దంపతులను పలువురు ప్రముఖులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అతిథిగా హాజరై వెంకటేశ్వర్లు-సుశీల దంపతులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను ప్రదానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని వెంకటేశ్వర్లు సన్నిహితులు పెళ్లూరి విజయ్ కుమార్,కత్తి నెహ్రూ,పమ్మి రవి,ఫాగి వెంకన్న,పద్మాచారి తదితరులు నిర్వహించగా, వివిధ ప్రజా సంఘాల నాయకులు,తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు,గాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్పివి అధినేత సాదిక్ అలీ



ఖమ్మం,మే 22(జర్నలిస్ట్ ఫైల్): రామన్నపేట 60వ డివిజన్లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక రామన్నపేట శాఖ ఆధ్వర్యంలో షేక్ పెంటు సాహెబ్ చలివేంద్రాన్ని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ




సంవత్సరం రామన్నపేట 60వ డివిజన్ మెయిన్ రోడ్డు పై డోర్నకల్ టు రామన్నపేట మీదుగా ఖమ్మం వచ్చే రహదారిపై చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గురువారం సాదిక్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చల్లటి నీరును నిరంతరాయం అందించేందుకు కృషి చేసిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఖమ్మం రూరల్ మండలం బాధ్యులు పేంటు సాహెబ్ నాగుల్ మీరా, జాని, అంబేద్కర్, వి ఆర్ ఓ జానీ భాయ్, రామన్నపేట గ్రామస్తులు, సారథి నగర్ ఆర్ పి వి శాఖ సభ్యులు తదితరులు పాల్గొని చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్పీవీ అధినేత సాదిక్ అలీ మాట్లాడుతూ మంచి కార్యక్రమాలు చేయాలని తలంపు ఉన్నందున నిత్యం రద్దీగా ఉండే బాటసారిలకు కూల్ కేగ్ ల ద్వారా మంచినీరు అందించడం మంచి కార్యక్రమాన్ని అందరూ చలివేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ కృష్ణ, ఇబ్రహీం, చాంజాని, అంబేద్కర్, నాగుల్ మీరా, సుధాకర్, వెంకటేశ్వరరావు,అబ్దుల్, ఖాదర్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



నేలకొండపల్లి, మే 22 (జర్నలిస్ట్ ఫైల్) : మండలంలోని వివిధ గ్రామాలలో మాజీ ప్రధాని రాజీవ్ంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండల వ్యాప్తంగా వర్ధంతి ని నిర్వహించారు. పైనంపల్లి లో సర్పంచ్ కుక్కల నరేష్ ఆధ్వర్యంలో చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డిమళ్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. పులిహోర ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

# ఐకేపీ కార్యాలయం వద్ద రసాభసా

- సమ్మెలో ఉన్నారు ఆఫీస్ కు ఎందుకు వచ్చారన్న ఏపీయం

- బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండన్న వీవో లు - గ్రామదీపికలువర్సెస్ గ్రామ సమాఖ్యలు - ఆరుపులు, కేకల మధ్య కార్యాలయం వద్ద ఉద్రిక్తత

పోలీసుల రంగ ప్రవేశంతో ముగిసిన వివాదం



నేలకొండపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద గురువారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఐకేపీ కార్యాలయం లో సీఆర్పీ లతో గ్రామ సమాఖ్య అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. విషయం తెలుసుకున్న సమ్మె లో ఉన్న గ్రామదీపికలు ఐకేపీ కార్యాలయం వద్దకు వచ్చారు. తొలుత కార్యాలయం వద్ద ఐకేపీ ఏపీయం సురేందర్బాబు ను . కలిసి మాట్లాడేందుకు వేచి ఉన్నారు. చాలా సేపటి వరకు వారిని 'కలవకుండా తన పనులు చూసుకుంటున్నారు. చివరకు గ్రామదీపికలు తమను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. మీరు సమ్మె లో ఉన్నారు. కార్యాలయం కు ఎందుకు వచ్చారు. మీతో మాకు పని లేదంటూ వారితో వాగ్వివాదంకు దిగారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా మీరు సమ్మె అంటూ ఇబ్బందులు పెడుతున్నారని వారి పై మండిపడ్డాడు. దీంతో గ్రామదీపికలు కూడ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు అక్కడ కు వచ్చి గ్రామ దీపికల ను చూసి నవ్వి హేళనగా మాట్లాడారు. అంతటి తో ఆగకుండా కార్యాలయం బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండి అంటూ హేళనగా మాట్లాడటంతో గ్రామదీపికలు నిలదీశారు. ఆరుపులు, కేకలతో కార్యాలయం దద్దరిల్లింది. ఇరువురు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగింది. ఘర్షణ విషయం తెలుసుకున్న స్థానిక ఏఎస్సై సిబ్బంది తో ఘటనా స్థలం కు చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. జిల్లా



అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా గ్రామదీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి మాట్లాడారు. వెట్టి చాకిరి చేస్తున్న తమను ఏపీయం కార్యాలయం కు ఎందుకు వచ్చారని ప్రశ్నించటం బాధకరమని పేర్కొన్నారు. గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండి అని సలహాలు ఇస్తూ హేళన చేయటం సరికాదని అన్నారు. గ్రామాలలో గ్రామ సమాఖ్యల కు సహకరించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం నుంచి నిరసన లు తీవ్ర స్థాయి లో చేపడుతున్నట్లు తెలిపారు. నిరహార 'దీక్షలు ప్రారంభించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రామ సమాఖ్యల కు సహకరించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం నుంచి నిరసన లు తీవ్ర స్థాయి లో చేపడుతున్నట్లు తెలిపారు. నిరహార దీక్షలు ప్రారంభించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శ్రీలక్ష్మి, సుధారాణి, రేష్మ, వనజ, విజయ, లక్ష్మి, వాణి, శేషమ్మ, మమత, సుజాత, భారతి తదితరులు పాల్గొన్నారు.

## పాలెం శ్రావంతి పాలెం రంజిత్ గౌడ్ దంపతులు(రాగి అంబలి)పంపిణి

-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం

-మానవసేవ యే మాధవసేవ అంటు పాలెం శ్రావంతి పాలెం రంజిత్ గౌడ్ దంపతులు,పెళ్లిరోజు సందర్భంగా,(రాగి అంబలి)పంపిణీ




(జర్నలిస్ట్ ఫైల్) తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గరపాలెం శ్రావంతి, పాలెం రంజిత్ గౌడ్ దంపతులు పెళ్లిరోజు సందర్భంగా(రాగి అంబలి) పంపిణి,చేసిన వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్,విజయ్ యాదవ్,కృష్ణ య్య గౌడ్,సాధక్ ఆలీ,రవి, రాఘవేంద్రర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ,,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు, నిధులు, మంత్రి పదవుల్లో న్యాయం చేయాలి

బిజెపి నాయకుడు ముకుంద నాగేశ్వర్



వికారాబాద్ మే 22 (జర్నలిస్ట్ ఫైల్) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాపై సాగునీటి ప్రాజెక్టులు, నిధుల కేటాయింపులు, మంత్రి పదవుల విషయంలో కొనసాగుతున్న నిర్లక్ష్యాన్ని తెలంగాణ ప్రభుత్వం వెంటనే సరిదిద్దాలని బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాలకు గోదావరి నీటిని అందించేందుకు 2008లో చేవెళ్లలో శంకుస్థాపన చేసిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రాష్ట్ర విభజన అనంతరం కాలేశ్వరం పేరుతో మార్చి, మూడేళ్లలోనే పూర్తి చేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆ ప్రాజెక్టు ప్రయోజనం మెదక్ జిల్లా వరకే పరిమితమైందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కృష్ణా నది జలాలను ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సుమారు రెండు లక్షల ఎనభై వేల ఎకరాలకు అందించేందుకు ప్రారంభించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 2015లో మొదలయ్యాయని, పాలమూరు జిల్లాలో సుమారు అరవై శాతం పనులు పూర్తయినా రంగారెడ్డి జిల్లాలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం, కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, ఇతర పనుల కోసం ఇప్పటివరకు నోటిఫికేషన్ గానీ, నిధుల కేటాయింపు గానీ జరగలేదన్నారు.పాలకులు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కాలేశ్వరం పేరుతో, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పాలమూరు పేరుతో ప్రచారం చేస్తూ రంగారెడ్డి జిల్లాను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. నదుల ద్వారా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించకపోవడం పూర్తిస్థాయి వివక్షకు నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి వెంటనే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, కృష్ణా-గోదావరి జలాల ద్వారా సుమారు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని కోరారు.మంత్రి పదవులు, నామినేటెడ్ పదవుల కేటాయింపులో కూడా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న మంత్రివర్గంలో జిల్లా నుంచి ఒక్కరికీ కూడా అవకాశం కల్పించలేదని పేర్కొన్నారు. పూర్తి స్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసి, అందులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ముగ్గురికి అవకాశం ఇవ్వాలని, వారిలో ఇద్దరికి వెనుకబడిన వర్గాల నుంచి ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రానికి పన్నులు, భూముల విక్రయాల ద్వారా అత్యధిక ఆదాయం అందిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం మొండిచేయి చూపుతోందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎన్ సిఈఆర్ టి పాఠ్యపుస్తకం రచయిత గా శ్రీరామ మంగాపురం వాసి



నేలకొండపల్లి,మే 22 (జర్నలిస్ట్ ఫైల్):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం శ్రీ రామ మంగపురానికి చెందిన భూక్యా రాజాబాబు ఆంధ్రప్రదేశ్ లో సాధారణ ఉపాధ్యాయునిగా సెలక్టయి కొన్నేళ్ళు ఉపాధ్యాయ విద్యా శిక్షణ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి గత రెండు సంవత్సరాలు గా ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్ సి ఈఆర్ టి )లో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తూ గత రెండు సంవత్సరాలుగా పాఠ్యపుస్తకాలు అనేక మార్పులు చేశారు. ఆరో తరగతి విద్యార్థులకు సంసిద్ధత కార్యాచరణ ఉపాధ్యాయులకు కరదీపికలను తయారుచేసి' ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి 'విలువల విద్య'పేరుతో




పుస్తకాలకు కోఆర్డినేటర్ గా పనిచేశారు. ప్రస్తుతం ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నందు ఆరవ తరగతి తెలుగు పాఠ్య పుస్తక రచయితగా నియమింపబడ్డారు. మారుమూల మంగాపురం తండా వాసి ఢిల్లీ లో జాతీయ స్థాయి లో గుర్తింపు తెచ్చిన రాజబాబు ను గ్రామస్తులు అభినందించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పేదోడి కుటుంబానికి పెద్ద కొడుకయ్యాడు డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం, మే 22(జర్నలిస్ట్ ఫైల్): ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ప్రాంత 46 వ డివిజన్ లో నివసిస్తున్న సూధగాని యాదగిరి ప్రాంకిన్సిస్ వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ స్వయంగా వారింటికి వెళ్ళి పరామర్శించి లక్షల్లో ఖర్చయ్యే ఈ వ్యాధి కి వైద్యం చేయించుకోలేని పరిస్థితి ని చూసి ఏం బాధపడకు బాబాయ్ మనకు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఉన్నారు అని, యువ నాయకులు తుమ్మల యుగంధర్ కి పరిస్థితి వివరించగా మీ కుటుంబానికి అండగా నేనున్నానంటూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ద్వారా ఎనిమిది లక్షల రూపాయలతో సర్జరీ చేయించి, ఇంకా ఇతర ఆరోగ్య సమస్యలుంటే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఎల్ ఓసి ద్వారా మూడు లక్షల రూపాయలు మంజూరు చేయించి గురువారం ఆ కుటుంబ సభ్యులకు అందచేయడం ద్వారా ఆ కుటుంబానికి పెద్ద కొడుకయ్యాడు యుగంధర్. ఇంకా ఏమైనా వైద్యపరంగా అవసరం ఉంటే నేను స్వయంగా వచ్చి అక్కడి డాక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు. నియోజకవర్గం తన కుటుంబంగా భావించి ప్రతి కుటుంబానికి పెద్దకొడుకుగా వ్యవహరిస్తున్న తుమ్మల యుగంధర్. భవిష్యత్తులో పెద్ద నాయకుడిగా వర్ధిల్లుతాడని, పేదల పక్షపాతిగా నిలుస్తాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 46వ డివిజన్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా, కష్టమొచ్చినా వెంటనే వారి కష్టాల్లో పాలు పంచుకుంటున్న లక్ష్మణ్ ను డివిజన్ ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారు. 24/7 పేద ప్రజల కోసం ఆలోచించే మంచి మనిషి అని తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యాక ఎల్ ఓ సి ద్వారా డివిజన్ లో 39 లక్షల రూపాయల వైద్య సహాయం అందించాడని, తుమ్మల నాగేశ్వరరావు గ ద్వారా, యుగంధర్ ద్వారా డివిజన్ లో ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న బాణాల లక్ష్మణ్ అభినందనీయుడని ప్రతి ఒక్కరూ కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల తో పాటు డిసిసి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఏఎంసీ ఛైర్మన్ యారగర్ల హనుమంత రావు, డిసిసి ఖమ్మం కార్పొరేషన్ కార్యదర్శి దేవర వెంకన్న, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, జై గౌడ రాష్ట్ర కార్యదర్శి వట్టికూటి వీర ప్రసాద్, నగర కాంగ్రెస్ నాయకులు మన్నే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుని పార్థివదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మల్లిబాబు యాదవ్



కామేపల్లి, మే 22(జర్నలిస్ట్ ఫైల్): కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన దేశ స్వాతంత్ర సమరయోధులు బైరెడ్డి నారాయణరెడ్డి (98) వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. వారి పార్థివ దేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, ఏపూరి మహేందర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు చేసిన త్యాగాలను, స్మృతులను గుర్తు చేసుకుంటూ ఈ దేశం ఒక స్వాతంత్ర సమరయోధుని కోల్పోయిందని, విచారం వ్యక్తం చేశారు. వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య ఎడ్లపల్లి శేషగిరిరావు, రాయల ఉపేందర్,కోటి, కొత్త లింగాల గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సస్య సంరక్షణ పాటించాలి

-శాస్త్రవేత్త :శ్రీనివాస్ నాయక్-



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 22 (జర్నలిస్ట్ ఫైల్) : -రైతులు విచ్చలవిడిగా పురుగుమందులు పిచికారి చేయడం పురుగులు కూడా వాటికి అలవాటు పడి రోగనిరోధక శక్తిని పెంచుకొని పంటలను నాశనం చేస్తున్నాయని వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీనివాస్ నాయక్ తెలిపారు. పెంచుకొని పంటల మీద దాడి చేస్తున్నారు రైతులు అధిక మోతాదులో రసాయనిక మందులు వాడడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు అందుకోసం రైతులు పంటల విషయంలో సస్య సంరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడి సాధించాలని శాస్త్రవేత్త శ్రీనివాస్ నాయక్ కోరారు. గురువారం రోజున హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మాదారం ప్రాథమిక వ్యవసాయ సంఘంలో చైర్మన్ నల్లల లింగమూర్తి అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పంట సాగు యాజమాన్యం పద్ధతులపై అవగాహన కల్పించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాస్త్రవేత్త శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పంటలలో సేంద్రియ ఎరువులు వాడాలని మొక్కజొన్న పత్తి వరి పంటలను భూమిలో కాల్చవద్దని వాటిని అలాగే దున్ని సేద్యం చేయడం వల్ల అధిక దిగుబడి వస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్ శైలజ సొసైటీ చైర్మన్ నల్లెల లింగమూర్తి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గుంటూరులో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభం



○ నాలుగు వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యాచరణకు శ్రీకారం

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** 'స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర' లక్ష్య సాధనలో భాగంగా గుంటూరు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు నగర పాలక సంస్థ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పేరుతో నాలుగు వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యాచరణను ఈ నెల 23 నుంచి ప్రారంభించనున్నట్లు గుంటూరు మున్సిపల్ కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు.

శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కమిషనర్ మాట్లాడుతూ, ప్రత్యేక కార్యాచరణలో భాగంగా తొలి వారంలో నగరంలోని చెత్త ఎక్కువగా పేరుకుపోయే 'రెడ్ స్పాట్లు', 'ఎల్లో స్పాట్లు'ను గుర్తించి పూర్తిస్థాయిలో శుభ్రపరుస్తామని చెప్పారు. రెండవ వారంలో నగరంలోని వరద నీటి కాలువలు, ప్రధాన కాలువలు, ఉప కాలువల్లో పేరుకుపోయిన పూడిక, వ్యర్థాలను తొలగించే పనులను వేగవంతం చేస్తామని వివరించారు. మూడవ వారంలో నివాస ప్రాంతాలు, వాణిజ్య సముదాయాల పరిసరాల్లో పేరుకుపోయే చెత్తను తొలగించి పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. చివరి వారంలో బహిరంగ మరుగుదొడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సామూహిక ప్రదేశాల్లో విస్తృత పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నగర ప్రజల ఆరోగ్యం, నగర సుందరీకరణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా పనులు జరిగేలా ప్రత్యేక బృందాలను నియమించామని కమిషనర్ తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్లు, వ్యాపార సంస్థలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్య కార్మికులకు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్-వాష్ అండ్ గో' కార్యక్రమం



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీసులు "స్టాప్-వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రాత్రివేళల్లో విజిబుల్ పోలీసింగ్‌ను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. గుంటూరు టోల్ గేట్ సమీపంలో పాటు ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారులు, రద్దీ ప్రాంతాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు పోలీసులు తనిఖీలు నిర్వహిస్తూ డ్రైవర్లను అప్రమత్తం చేస్తున్నారు.

హైవే పెట్రోలింగ్ పోలీసులు జాతీయ రహదారులపై లారీలు, బస్సులు, ఇతర వాహనాలను ఆపి డ్రైవర్లకు విశ్రాంతి కల్పిస్తున్నారు. అలసటతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కుని అప్రమత్తంగా ప్రయాణం కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నారు. అతి వేగం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం, అధిక ప్రయాణికులతో ప్రయాణించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## 23వ తేదీన పిడుగురాళ్ల వైద్య కళాశాల రిక్రూట్మెంట్ పై అభ్యంతరాల స్వీకరణ

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల రిక్రూట్మెంట్ పై శనివారం అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల రిక్రూట్మెంట్ పై అభ్యంతరాలను గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం డి.ఆర్.సి సమావేశ మందిరంలో ఈ నెల 23వ తేదీన స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు లేదా ఇతర అంశాలు ఉంటే వాటికి సంబంధించిన పూర్తి సమాచారంతో వచ్చి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గల కమిటీకి సమర్పించవచ్చని వివరించారు.

## ఇండియా గేట్, పార్లమెంట్ భవన్ సందర్శించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న ఢిల్లీ విజ్ఞాన విహారయాత్ర విద్యార్థుల జీవితంలో చిరస్మరణీయ అనుభవంగా మారుతోంది. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు 2వ రోజు దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రక, ప్రజాస్వామ్య వారసత్వ కట్టడాలను సందర్శించారు.

ఈ విజ్ఞాన విహారయాత్రలో భాగంగా విద్యార్థులు దేశ అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన ఇండియా గేట్‌ను సందర్శించి అక్కడి చారిత్రక ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. అనంతరం భారత ప్రజాస్వామ్యానికి హృదయంగా భావించే పార్లమెంట్ భవన్ ను సందర్శించి దేశ పాలనా వ్యవస్థ, పార్లమెంటరీ సంప్రదాయాల గురించి అవగాహన పొందారు.

ఈ సందర్భంగా విద్యార్థులు దేశ చరిత్ర, రాజ్యాంగ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విమాన ప్రయాణం చేసి దేశ రాజధానిలోని ప్రముఖ ప్రదేశాలను సందర్శించడం తమకు ఎంతో గర్వంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా దేశ చరిత్ర, సంస్కృతి, పాలనా వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ఈ విద్యా విహారయాత్రను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలి

○ ఏకతాటి కార్యాచరణపై అధికారులతో కమిషనర్ సమీక్ష



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ అధికారులకు సూచించారు.

శుక్రవారం గుంటూరు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో గుంటూరు అర్బన్ జీవనోపాధి పరివర్తన మిషన్ (జీయూఎల్టీఎం) ప్రతినిధులు, మెప్మా, డీఆర్‌డీఏ, జిల్లా పరిశ్రమల కేంద్రం, లీడ్ బ్యాంకు అధికారులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఇప్పటివరకు స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా అందించిన రుణాలు, ముద్ర రుణాలు, పీఎం విశ్వకర్మ, పీఎం స్వానిధి పథకాల అమలు వివరాలను కమిషనర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పేదలు, వీధి వ్యాపారులు, చేతివృత్తుల కార్మికులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ, పీఎం స్వానిధి, ముద్ర వంటి పథకాలను ఒకే వేదికపైకి తీసుకురావాలని తెలిపారు. వివిధ వర్గాల వారీగా లబ్ధిదారులను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు.

భవిష్యత్తులో గుంటూరు నగరంలో చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, అవసరమైన ప్రతిపాదనలు అందిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని ఓఎస్డీ రామకృష్ణ నాయుడు తెలిపారు.

ఈ మిషన్ అమలుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, నగర పాలక సంస్థ కమిషనర్ పర్యవేక్షణలో లీడ్ బ్యాంక్ అధికారులు, మెప్మా, సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనోపాధి మిషన్ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సమాఖ్య, పరిశ్రమల ప్రతినిధులు, వీధి వ్యాపారుల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

దశలవారీగా కాలపట్టిక రూపొందించి గుంటూరు నగరంలో ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమావేశంలో ఏపీ సింగ్, మహీధర్ రెడ్డి, విజయలక్ష్మి, జీఎంసీ పీవో సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు నగర పాలక సంస్థ ప్రత్యేక చర్యలు

○ తీవ్ర ఎండల నుంచి రక్షణకు టోపీల పంపిణీ

○ వడదెబ్బ నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన కమిషనర్ అలీమ్ బాషా



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ) :** తీవ్ర ఎండల నేపథ్యంలో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రత కోసం మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక టోపీలు పంపిణీ చేసినట్లు కమిషనర్ హలీం భాష తెలిపారు. వడదెబ్బ నివారణ చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రత్యేక టోపీల పంపిణీ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ నిర్వహించింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్న పరిస్థితుల్లో ప్రజారోగ్య పరిరక్షణలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ ఎండలో పనిచేయాల్సి వస్తున్నందున, వారు వడదెబ్బ బారిన పడకుండా రక్షణ చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా పారిశుద్ధ్య కార్మికులకు టోపీలు పంపిణీ చేసి మాట్లాడారు. నగర పరిశుభ్రత నిర్వహణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ముందుండే కార్మికుల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా కార్మికుల భద్రత కోసం నగర పాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ సూచించారు. తరచూ మంచినీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవాలని, ఎండలో ఎక్కువసేపు పనిచేసేటప్పుడు విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యసేవలు పొందాలని సూచించారు.....నగర పాలక సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమంపై పారిశుద్ధ్య కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ మల్లిక, నగర పాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య విభాగం సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## 23న ఉద్యోగులు, ఎస్.సి, ఎస్.టి, దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** ఉద్యోగులు, ఎస్.సి, ఎస్.టి, దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ ను ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు.

ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎస్ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో ఉద్యోగులు, ఎస్.సి, ఎస్.టి, దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ జరుగుతుందని చెప్పారు. ఉద్యోగులు, ఎస్.సి, ఎస్.టి, దివ్యాంగ అభ్యర్థులు తమ సమస్యలను విన్నవించవచ్చని ఆయన చెప్పారు.

జిల్లా అధికారులు అందరు హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

## అంతర్ రాష్ట్ర గంజాయి రవాణా ముఠాపై పోలీసుల దాడి

○ 6 కిలోల గంజాయితో నిందితుడి అరెస్ట్

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు నగరాన్ని డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పోలీసులు చేపడుతున్న ప్రత్యేక తనిఖీల్లో భాగంగా కొత్తపేట పోలీసులు అంతర్ రాష్ట్ర గంజాయి రవాణా ముఠాపై చర్యలు చేపట్టారు. 6 కిలోల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్కే అబ్దుల్ అజీజ్ పర్యవేక్షణలో, కొత్తపేట సీఐ ఎం. వీరయ్య ఆధ్వర్యంలో గుంటూరు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.

కొత్తపేట ఎస్ఐ పి. సుబ్బారావుతో పాటు పోలీస్ సిబ్బంది రైల్వే స్టేషన్ పాత పార్సిల్ ఆఫీస్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా, కర్ణాటక రాష్ట్రం హావేరి జిల్లా హంగల్ తాలూకా అక్కి ఆలూర్ గ్రామానికి చెందిన హిరేకాన్ని నిసార్ అహ్మద్ అలియాస్ ఆరిఫ్ (25) విశాఖపట్నం నుంచి అక్రమంగా 6 కిలోల గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డాడు.

ఈ ఘటనపై కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఐ వీరయ్య మాట్లాడుతూ గంజాయి రవాణా, విక్రయం, నిల్వ, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

డ్రగ్స్ వల్ల ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని పేర్కొంటూ, గంజాయి లేదా మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మహానాడును జయప్రదం చేయండి



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ):** మంగళగిరి ఎనిమిదో వార్డు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ 9 వ క్లస్టర్ పరిధిలోని రెండు నుంచి 14 వార్డుల వరకు ఉన్న ఆయా అవార్డుల టీడీపీ బూత్ కన్వీనర్స్, ఇన్చార్జిలు, అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం జరిగింది. సమావేశానికి క్లస్టర్ ఇన్చార్జి గోవాడ దుర్గారావు అధ్యక్షులు వహించారు. మార్కండేయ పద్మశాలి కళ్యాణ మండపంలో ఈనెల 27, 28 తేదీలలో జరిగే మహానాడుకు క్లస్టర్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో- కన్వీనర్ మునగాల విఠల్ రావు, నాయకులు వంగర పెద లక్ష్మయ్య, గోలి మోహనరావు, అలుగూరు రాజశేఖర్, అన్నం నాగబాబు, జొన్నాదుల బాలకృష్ణ, నాగమల్లేశ్వరరావు, గోలి వేణు బాబు, పొట్లబత్తుని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ):** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్లో టీడీపీ నియోజకవర్గ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ తాడిబోయిన మహేష్ యాదవ్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో శుక్రవారం ముగ్గురు చిరు వ్యాపారులకు ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య హాజరై బండ్లు పంపిణీ చేశారు. అనంతరం నందం మాట్లాడాడు. డాక్టర్ యాదవ్ తన పుట్టినరోజున చిరు వ్యాపారుల జీవనోపాధికి తోపుడు బండ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితాలలో జరిగే శుభకార్యాల సందర్భంలో సేవా కార్యక్రమం చేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎం సత్యనారాయణ, పల్లబోతుల శ్రీనివాసరావు, మర్రి ఏసుబాబు, అబ్దుల్ మజీద్, రంగిశెట్టి పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు మొదటి కార్యక్రమం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం తిక్కిరెడ్డిపాలెంలో శుక్రవారం ప్రారంభం అయింది. జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, ప్రత్తిపాడు శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ ల సమావేశంలో ఆదేశించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా యంత్రాంగం సంకల్పించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేయుటకు, వాటి పట్ల అవగాహన కల్పించుటకు ఇది ఒక మంచి వేదిక కానుంది. అంతేకాకుండా ప్రజల ముంగిటకే ప్రభుత్వం వెళ్ళి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించుటకు అవకాశం కలుగుతుంది. ప్రజలు వ్యయ ప్రయాసలకు లోనై జిల్లా కేంద్రం వరకు వచ్చి అర్జీలు సమర్పించడం, వాటి స్థితిని తెలుసుకొనుటకు పలుమార్లు జిల్లా కేంద్రానికి రావడం జరుగుతుంది. నియోజక వర్గం స్థాయిలోనే నెలకు నాలుగు సార్లు అధికారులు సందర్శించడం వలన ప్రజలు స్థానికంగానే అర్జీల పరిష్కారం వివరాలు సైతం తెలుసుకునే అవకాశం ఉంది. ప్రజల అర్జీలకు వారి సమక్షంలోనే నాణ్యమైన పరిష్కారం కూడా లభిస్తుంది. ఇప్పటికే ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులు నేరుగా అర్జీదారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ అవుతుంది.

జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా జిల్లాలో నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు.

శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం ద్వారా ఒక సువర్ణ అవకాశాన్ని ఇచ్చిందన్నారు. ప్రత్తిపాడు నియోజక వర్గంలో 13 వేల అర్జీలు అందగా 9,359 అర్జీలు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలు పరిష్కారంలో జాప్యం జరుగుతుందని పిర్యాదులు వస్తున్నాయన్నారు. సమస్యలు లేని (జీరో గ్రీవెన్స్) సమాజాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. రెవెన్యూ అంశాలలో మ్యుటేషన్, ఇనామ్, భూ కొనుగోలు, గిఫ్ట్ డీడ్, కుటుంబ సభ్యుల మధ్య సమస్యలు, ఎస్టేట్ ఎబోలిషన్ చట్టం కింద ఉన్న పిర్యాదులపై దృష్టి సారించాలని సూచించారు.

**వచ్చే శుక్రవారం పెదనందిపాడులో**

ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని వచ్చే శుక్రవారం పెదనందిపాడులో నిర్వహించుటకు నిర్ణయించారు. పెదనందిపాడులో నిర్వహించే కార్యక్రమంలో పెదనందిపాడు, కాకుమాను మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను సర్పించవచ్చని జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ గంగ రాజు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. శంకర్, ఎస్.సి కార్పొరేషన్ ఇ.డి డి.దుర్గా భాయి, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, జిల్లా పర్యాటక అధికారి రమ్య, దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ మాధవి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఎ.పి.ఎం.ఐ.పి ఎల్. వజ్రశ్రీ, ఆర్.టి.ఓ కె శ్రీహరి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడ్ల భాస్కర్ రావు, సర్వే ఉప సంచాలకులు తోయజాక్షజ రావు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారథి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## ఏపీలో భారత్‌నెట్ అమలు వేగవంతం




- డిజిటల్ విస్తరణతో గ్రామాల అభివృద్ధి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాలకు డిజిటల్ కనెక్టివిటీ విస్తరణ లక్ష్యంగా భారత్‌నెట్ అమలు కార్యక్రమాన్ని ప్రభుత్వం వేగవంతం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీయన్ మాధవ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులకు ఆన్‌లైన్ విద్య, రైతులకు ఆధునిక వ్యవసాయ సమాచారం, మహిళలకు డిజిటల్ సేవలు, యువతకు ఉపాధి అవకాశాలు మరింత చేరువ అవుతాయని పేర్కొన్నారు.

భారత్‌నెట్ ప్రాజెక్ట్ గ్రామీణ భారత అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు డిజిటల్ కనెక్టివిటీతో మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా డిజిటల్ ఇండియా కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, గ్రామీణ ప్రజలను సాంకేతిక రంగంలో భాగస్వాములను చేయడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పీవీయన్ మాధవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిజిటల్ సేవల విస్తరణతో పారదర్శక పాలన, వేగవంతమైన సేవల ద్వారా గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. భారత్‌నెట్ అమలు ద్వారా గ్రామాలు స్మార్ట్ గ్రామాలుగా మారే దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతుందన్న ఆశాభావాన్ని పీవీయన్ మాధవ్ వ్యక్తం చేశారు.

## ఎస్ఆర్ఎం వర్సిటీ లైబ్రేరియన్‌కు పీహెచ్‌డీ



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్ ):** మంగళగిరి మండలం నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో సీనియర్ అసిస్టెంట్ లైబ్రేరియన్ గా విధులు నిర్వహిస్తున్న వీరవల్లి శ్రీనివాసరావు చిత్తూరు జిల్లాలోని ద్రావిడ యూనివర్సిటీ (కుప్పం) నుంచి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో పీహెచ్ డీ పట్టా అందుకున్నారు. 'విజ్ఞాన్ గ్రూప్ పీజీ విద్యార్థులలో గ్రంథాలయ వనరులు మరియు సేవల వినియోగ విధానాలపై సర్వే' అన్న అంశంపై శ్రీనివాసరావు పరిశోధన నిర్వహించారు. ద్రావిడ యూనివర్సిటీ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ ఎం. దొరస్వామి తనకు మార్గదర్శకుడిగా వ్యవహరించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. పీహెచ్ డీ పట్టా సాధించిన శ్రీనివాసరావును ఎస్ఆర్ఎం వర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్, చీఫ్ లైబ్రేరియన్ డాక్టర్ జానకిరామన్, మానవ వనరుల విభాగం సంచాలకులు ఐజక్ సామల, సీఎఫ్ఏవో సుమ, వివిధ విభాగల డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, లైబ్రరీ సిబ్బంది హృదయ పూర్వకంగా అభినందించారు.

## సచివాలయ ఉద్యోగుల జీతాలు వెంటనే విడుదల చేయాలి

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్ ):** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జీతాలను నిలిపివేయాలని జారీ చేసిన ఆదేశాలు తీవ్ర అన్యాయమని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మండిపడింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర షేక్ జానీ బాషా, ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు, సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు శాఖ రాష్ట్ర కార్యాలయం జారీ చేసిన తాజా ఆదేశాల ప్రకారం, అనధికార డిప్యూటేషన్లు మరియు ఆధార్ సెంటర్ నిర్వహణకు సంబంధించిన ఎల్ఎంఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేదనే కారణాలతో ఉద్యోగుల జీతాలను నిలిపివేయాలని సూచించడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల అవసరాలు, స్థానిక పరిపాలనా పరిస్థితులు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఉద్యోగులు స్వచ్ఛందంగా డిప్యూటేషన్లకు వెళ్లడం లేదని, అధికారుల ఆదేశాల మేరకే పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. శాఖ ఆదేశాలను పట్టించుకోకుండా ఉద్యోగులను డిప్యూటేషన్ల పేరుతో అదనపు పనులు చేయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, అధికార--అనధికార డిప్యూటేషన్లన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు అధిక పని భారం, పరిమిత వనరులు, నిరంతర ఒత్తిడిలో ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో జీతాలు నిలిపివేయడం ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా వారి కుటుంబాలను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ ఆదేశాలను పునఃసమీక్షించి జీతాల నిలుపుదల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించింది.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం చీఫ్ విప్ జీవీ




**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ వారి కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఆయన ఒక ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. జీవీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ, ప్రతి లబ్ధిదారునికీ చేరేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి జెండాను ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన దిశా నిర్దేశం చేశారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ కాల్ దూరంలోనే ఉంటా.. ఏ మద్దతైనా ఇస్తా : మంత్రి లోకేష్



**జమ్మలమడుగు(జర్నలిస్ట్ ఫైల్) :** సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం మాత్రమే కాదని దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణ కలగలిసిన వేడుక అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం టి.కొండూరు గ్రామంలో రూ. 3వేలకోట్లతో నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ వారి 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ. "మా నాన్న ఉత్తరం రాశారు.. మా తాత కల కన్నారు.. నేను ఆత్మలతో మాట్లాడాను అంటే నమ్మే వాళ్ళు ఎవరు లేరు బ్రదర్. మా బ్రాండ్ జాబ్ క్రియేషన్... మీ బ్రాండ్ గొడ్డలి." రెండింటికీ ఎంతో తేడా ఉందని అన్నారు.

**రాష్ట్రం చూపు.. జమ్మలమడుగు వైపు :** రికార్డ్ టైమ్‌లో సూఖ్‌బీర్ ప్రాజెక్ట్ పూర్తి అయిందని, ఇది స్థానిక రైతుల విజయం, జమ్మలమడుగు యువత విజయమని లోకేష్ తెలిపారు. "మీ సహకారం వల్లనే ఈ ప్రాజెక్ట్ 11 నెలల్లో పూర్తి అయింది. రాష్ట్రం మొతం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఈరోజు ఇతర నియోజకవర్గాల వాళ్ళు మాకు కూడా ఇటువంటి కంపెనీలు వస్తే బాగుంటుంది అనుకుంటున్నారు. ఇక్కడ మెగా సోలార్ పార్క్ ఏర్పాటు చేసింది మనమే. ఇప్పుడు ఎస్ఏఈఎల్ తీసుకువచ్చింది మనమే. అదానీ, చింతా గ్రీన్, జెన్‌కో – ఎన్‌టీపీసీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు తీసుకొచ్చింది మనమే. ఎస్ఏఈఎల్ రావడం వల్ల రైతులకు లబ్ధి జరిగింది, యువతకు ఉద్యోగాలు వచ్చాయి. కంపెనీలు తీసుకురావాలన్నా, ఉద్యోగాలు కల్పించాలన్నా అది ఒక్కమన బ్రాండ్ సీబీఎన్‌కి మాత్రమే సాధ్యం." అని లోకేష్ పేర్కొన్నారు.

**విజయానికి మూడు మెట్లు**

"పెట్టుబడుల సాధన, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనలో ఏపీ విజయానికి ముఖ్యమైన మూడు కారణాలున్నాయి. మొదటిది – బ్రాండ్ సీబీఎన్. "పెట్టుబడిదారులు ఇప్పుడు మేము ఎంత త్వరగా ఆంధ్రప్రదేశ్‌కు రాగలం?" అని అడుగుతున్నారు. ఎందుకంటే, ఇచ్చిన మాటను చేతల్లో చూపే నాయకత్వంతో నిర్మితమైన ఆంధ్రప్రదేశ్ నేడు ఒక గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగింది. రెండవది – స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. మేము స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను నమ్ముతాం. నిర్ణయాలు వేగంగా తీసుకుని, ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసినప్పుడే విధానాలకు విలువ ఉంటుంది. ఈ ప్రాజెక్టే అందుకు నిదర్శనం. ప్రాజెక్ట్ భూమిపూజ నుండి ప్రారంభోత్సవం వరకు రికార్డు స్థాయిలో 11 నెలల్లో పూర్తయింది. మూడవది – డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానం మరింత వేగవంతమైంది. మాది డబుల్-ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. రాష్ట్రప్రభుత్వ దార్శనికతకు కేంద్ర ప్రభుత్వ మద్దతు తోడైనప్పుడు అభివృద్ధి పరుగులు పెడుతుంది." అని మంత్రి తెలిపారు.

**ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్ నిర్మాణం :** ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్, డ్రోన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా, అధునాతన తయారీ వంటి రంగాల్లో 22 ప్రత్యేక గ్రోత్ క్లస్టర్లను నిర్మిస్తోందని లోకేష్ చెప్పారు. "ఆధునిక ఆర్థిక వృద్ధి ఎకోసిస్టమ్స్, స్పెషలైజేషన్, ఆవిష్కరణల ద్వారానే సాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్, భారత ప్రభుత్వం కలిసి భవిష్యత్తు కోసం ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల ఎకో సిస్టమ్స్ ను నిర్మిస్తున్నాయి. ఎస్ఏఈఎల్ నాయకత్వంతో మొట్టమొదటి సంభాషణ నాకు ఇప్పటికీ గుర్తుంది. ఢిల్లీలో ఒక టెలికాం ఆపరేటర్ల సంఘం సమావేశం సందర్భంగా జరిగింది. అది పునరుత్పాదక ఇంధనానికి సంబంధించిన సమావేశం కూడా కాదు. కానీ ఆరోజు ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను నిర్మించాలనే తమ ప్రణాళికల గురించిఎస్ఏఈఎల్ నాయకత్వం ఎంతో ఉద్వేగంగా మాట్లాడింది. వారి ఉద్దేశాన్ని నేను వెంటనే గ్రహించాను. రెన్యువబుల్ ఎనర్జీలో ఫలితాలను సాధించాలన్న ఎస్ఏఈఎల్ సంస్థ దీర్ఘకాలిక ఆలోచన, వారి తపనను నేను పసిగట్టగలిగాం." మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

**స్థానిక సమాజంతో కలిసి ముందడుగు :** "పంజాబ్ లీడర్ షిప్ నేతృత్వంలో పనిచేస్తున్న ఢిల్లీకి చెందిన ఒక కంపెనీ ఆంధ్రప్రదేశ్ లో కార్యకలాపాలు నిర్వహించగలదా? అనే ప్రశ్నతో మెదిలింది. ఎస్ఏఈఎల్ బృందం అమరావతికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, నన్ను కలిశారు. క్షేత్రస్థాయిలో పనిచేయడానికి సిద్ధమై, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో రావడం నా ప్రశ్నకు జవాబు దొరికింది. సూఖ్‌బీర్ బృందం చక్కగా స్థానిక సమాజం, ప్రజలతో మమేకమయ్యారు. క్షేత్రస్థాయిలో గ్రామస్థులు, రైతులు, స్థానిక యంత్రాంగం, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులతో కలిసికట్టుగా పనిచేశారు. వారు క్షేత్రస్థాయికి వచ్చి, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని, స్థానికుల సహకారంతో ముందుకు సాగారు. ఆ స్ఫూర్తే ఈ ప్రాజెక్టును విజయవంతం చేసింది." అని లోకేష్ పేర్కొన్నారు.

**రికార్డువేగంతో ప్రాజెక్టు పూర్తి :** ఎస్ఏఈఎల్ రూ. 3,000 కోట్ల పెట్టుబడి పెట్టి, 2,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో MHP1, MHP2 భారీ 300 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం 11 నెలల్లో వేగవంతంగా పూర్తయి రికార్డు సృష్టించింది. పంజాబ్, రాజస్థాన్‌లోని సూఖ్‌బీర్ సొంత ప్లాంట్లలో తయారైన 12 లక్షలకు పైగా అధునాతన టాప్‌కాన్ బైఫేషియల్ సోలార్ మాడ్యూల్స్ ఏర్పాటుచేశారు." అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

**11లక్షల టన్నుల కర్బన ఉద్గారాల తగ్గుదల :** "ఈ ఒక్క ప్రాజెక్ట్ ద్వారానే ఏటా సుమారు 11 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను నివారించవచ్చని అంచనా. ఇక్కడ ఉత్పత్తి అయ్యే స్వచ్ఛమైన విద్యుత్, సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాతో కుదిరిన 25 ఏళ్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం జాతీయ గ్రిడ్‌లోకి సరఫరా అవుతుంది. ఈ విద్యుత్ గుజరాత్‌తో సహా ఇతర రాష్ట్రాలకు కూడా ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కేవలం క్లీన్ ఎనర్జీని వినియోగించడమే కాదు, భారతదేశానికి ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదుగుతోంది. భారతదేశ హరిత ఇంధన విప్లవానికి నాయకత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. ఎస్ఏఈఎల్ బృందం మొత్తానికి, ముఖ్యంగా పంజాబ్ నుండి వచ్చిన మన సోదర సోదరీమణులకు నేను చెప్పేది ఒక్కటే. "తుస్సీ కమాల్ కర్ దిట్టా... చక్ దే ఫట్టే!" ఆంధ్రప్రదేశ్ మిమ్మల్ని కుటుంబ సభ్యులుగా స్వాగతిస్తోంది. క్రమశిక్షణ, పట్టుదల, వేగంతో ఎలా సాధించగలమో మీరు ఆచరణాత్మకంగా నిరూపించారు." అని లోకేష్ పేర్కొన్నారు.

**నిర్మాణ సమయంలోనే వెయ్యిమందికి ఉపాధి :** "ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే 1,000 మందికి పైగా కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ-ఉపాధి లభించింది. వీరిలో 80 శాతం మంది స్థానికులే. వీరి ఆదాయాలు మెరుగయ్యాయి. చుట్టుపక్కల గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తరించాయి. అన్నింటికన్నా ముఖ్యంగా, దీర్ఘకాలిక లీజు ఒప్పందాల ద్వారా 760 మంది రైతులు, వారి కుటుంబాలు లబ్ధి పొందాయి." అని లోకేష్ వ్యాఖ్యానించారు.

**వ్యవసాయ వ్యర్థాల నుంచి విద్యుత్ :** "రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ వ్యర్థాల నుండి దాదాపు 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేవి సూఖ్‌బీర్ ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. ఇవి రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పిస్తాయి. పునరుత్పాదక ఇంధన రంగంలో ఇవి వేలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి. సూఖ్‌బీర్ బృందం వారి రాబోయే ఐపీవో ప్రయాణంలో, భారతదేశం అంతటా వారి భవిష్యత్ విస్తరణ ప్రణాళికలలో గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాం.

నిరాటంకమైన కార్యకలాపాలు, భవిష్యత్ విస్తరణ కోసం మన స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖలన్నీ పూర్తి మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సూఖ్‌బీర్ సంస్థకు ఏ మద్దతు కావాలన్నా నేను ఒక్క వాట్సాప్ కాల్ దూరంలోనే ఉంటా." అని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## జిల్లా పరిషత్ హెచ్‌ఎంలు, ఎంఈఓ పోస్టులను జోనల్ పోస్టులుగా గుర్తించాలి



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్ ):** జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యుకేషన్ అధికారులు (ఎంఈఓలు) పోస్టులను ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కొత్త లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్‌లో జోనల్ పోస్టులుగా గుర్తించాలని ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఫోర్టో ప్రతినిధులు స్పెషల్ చీఫ్ సెక్రటరీ సర్వీసెస్ (జీఏడీ) ఎస్.ఎస్. రావత్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రతినిధి బృందంలో డీఫీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డీ. శ్రీను, నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు, పీజీటీ అసోసియేషన్ అధ్యక్షుడు వీరయ్య పాల్గొన్నారు. విద్యా వ్యవస్థలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ హెచ్‌ఎంలు, ఎంఈఓ పోస్టులకు సరైన పరిపాలనా ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని ఫోర్టో ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల పోస్టుల మాదిరిగానే వీటిని కూడా జోనల్ పోస్టులుగా గుర్తించడం ద్వారా పదోన్నతులు, బదిలీలు, పరిపాలనా వ్యవస్థలో సమ న్యాయం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల హక్కులు, విద్యా పరిపాలనలో పారదర్శకత, సమర్థత దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఫోర్టో విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సయ్యద్ షేహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లపై జగన్ అసత్య ప్రచారం చేస్తున్నారు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పెన్షన్ల విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

గురువారం విడుదల చేసిన ప్రకటనలో జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో 66 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 6 లక్షల పెన్షన్లు తొలగించిందని జగన్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవాలని మంత్రి విమర్శించారు. జగన్ పాలనలోనే పెద్ద ఎత్తున పెన్షన్లు తొలగించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పెన్షన్ మొత్తాన్ని పెంచి లబ్ధిదారులకు భద్రత కల్పించామని తెలిపారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సుమారు 11 లక్షల మంది నిరుపేదల పెన్షన్లు తొలగించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మాత్రం ఏ ఒక్కరి పెన్షన్‌ను తొలగించలేదని, కేవలం మృతిచెందిన వారి పెన్షన్లను మాత్రమే రద్దు చేశామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్పౌజ్ పెన్షన్ కోటాలో వితంతువులతో పాటు ఆరోగ్య పెన్షన్లు కూడా మంజూరు చేస్తున్న విషయాన్ని జగన్ గుర్తించాలన్నారు. ఇప్పటివరకు 2.50 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. జగన్ తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో పెన్షన్ల కోసం రూ. 91 వేల కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 22 నెలల్లోనే రూ. 63,157 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా మూడు నెలల పెన్షన్లను ఒకేసారి తీసుకునే అవకాశం కూడా కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. జగన్ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు.

## జిల్లా పరిషత్ హెచ్‌ఎంలు, ఎంఈఓ పోస్టులను జోనల్ పోస్టులుగా గుర్తించాలి

- హత్యలు, కుట్ర రాజకీయాలకు కేరాఫ్ 'జగన్'
- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** హత్య రాజకీయాలు, కుట్రలతో నిండిన రాజకీయ సంస్కృతికి కేరాఫ్‌గా వైసిపి అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి మారారని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు పేర్కొన్నారు.

పేదల నేతగా నిలిచిన వంగవీటి మోహన రంగ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న వారిని రాజకీయంగా ప్రోత్సహించడం ఏ విధమైన నైతికత అని ఆయన ప్రశ్నించారు. అదే కేసుతో సంబంధం ఉన్న కుటుంబ సభ్యులకు కీలక పదవులు కట్టబెట్టడం ద్వారా జగన్ రెడ్డి ఎలాంటి సందేశం ఇస్తున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దేవినేని అవినాష్‌కు వైసీపీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం వెనుక ఉద్దేశం ఏమిటి? కడియాల బుచ్చిబాబుకు పదవులు ఇచ్చి ప్రోత్సహించింది ఎవరు అని ప్రశ్నించారు. ఇది రంగా అభిమానుల భావోద్వేగాలపై నేరుగా దెబ్బ కాదా? అని నిలదీశారు. రంగా హత్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గౌతమ్ రెడ్డికి ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా జగన్ రెడ్డి రంగా అభిమానులను అవమానించలేదా? అని సతీష్ బాబు ప్రశ్నించారు. రంగా పేరు, వారసత్వం, అభిమానుల భావోద్వేగాలను ఒకవైపు రాజకీయ లాభాల కోసం వినియోగిస్తూ, మరోవైపు అదే హత్య కేసుతో సంబంధం ఉన్న కుటుంబ సభ్యులను పార్టీలో చేర్చుకోవడం, వారికి ఉన్నత పదవులు కట్టబెట్టడం – ఇది ఏ విధమైన ద్వంద్వ వైఖరి? అని మండిపడ్డారు. "ఒక మహానేతను అవమానించిన వారిని ప్రోత్సహించడం విలువల రాజకీయమా? లేక స్వార్థ రాజకీయాలా?" అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. రంగా అభిమానుల ఓట్లు కావాలి కానీ ఆయన గౌరవం అవసరం లేదా? ఇదేనా జగన్ రాజకీయ శైలి? అని నిలదీశారు. ప్రత్యర్థులను విమర్శించడం రాజకీయాల్లో సహజమే అయినా, చారిత్రాత్మక నాయకులను అవమానించిన వారిని పదవులతో సత్కరించడం ప్రజాస్వామ్యానికి అవమానమని పేర్కొన్నారు. జగన్ పాలనలో రంగాని విమర్శించిన వారే పదవులు పొందడం యాదృచ్ఛికమా? లేక పక్కా వ్యూహమా? అని ప్రశ్నించారు. వైసీపీ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి వైఖరిని ప్రజలు ఇప్పటికే గుర్తించి, పార్టీని కేవలం 11 సీట్లకు పరిమితం చేశారన్నారు.

ఇదే విధానం కొనసాగితే భవిష్యత్తులో వైసీపీ పూర్తిగా రాజకీయంగా పతనమై, అధమపాతాళానికి పడిపోతుందని హెచ్చరించారు.

# చినపలకలూరు ఆర్వోబీ నిర్మాణానికి శంకుస్థాపన

- రూ.49.95 కోట్లతో పనులు ప్రారంభం



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో నల్లపాడు--బండారుపల్లి రైల్వే స్టేషన్ల మధ్య చినపలకలూరు రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది. స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులుతో కలిసి మంత్రి పనులను ప్రారంభించారు.

రూ. 49.95 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ఆర్వోబీ నిర్మాణం ద్వారా గుంటూరు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు. ఎంపీగా, అనంతరం కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గుంటూరు పార్లమెంట్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఈ క్రమంలో జిల్లాలో ఏడు ఆర్వోబీలకు మంజూరు సాధించామని వెల్లడించారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. కల్తీ మద్యం, గుంతల రహదారులు, నిరుద్యోగ సమస్యలతో ఇబ్బందులు పడిన ప్రజలకు అభివృద్ధి ఫలితాలను అందిస్తున్నామని తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు సహకారంతో గుంటూరు ప్రాంతంలో భారీ అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సహకారంతో రాష్ట్రానికి భారీ రైల్వే బడ్జెట్ కేటాయింపులు సాధ్యమయ్యాయని తెలిపారు.

2014--19 మధ్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కలిపి రూ. 800 కోట్ల మేర మాత్రమే రైల్వే బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, ప్రస్తుతం 2026--27 సంవత్సరానికే రూ. 10 వేల కోట్ల రైల్వే బడ్జెట్ మంజూరైందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం, ఆర్వోబీలు, రైల్వే జోన్ వంటి అనేక ప్రాజెక్టులను రాష్ట్రానికి తీసుకువచ్చామని వివరించారు.

గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో రూ. 18కోట్లతో పెట్ స్కాన్, వెంటిలేటర్లు, సర్వీస్ బ్లాకులు ఏర్పాటు చేస్తున్నామని, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైన్ల కోసం రూ. 400 కోట్ల పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. మూతపడిన కళాశాలలను అభివృద్ధి చేసి యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, గుంటూరులో ప్రతిభావంతులైన 39 మంది విద్యార్థులకు ఢిల్లీ పర్యటన, ఉపరాష్ట్రపతిని కలిసే అవకాశం కల్పించామని మంత్రి పేర్కొన్నారు.

ఇన్నర్ రింగ్ రోడ్ దశ-3 నిర్మాణంలో 800 మందికి పైగా నిర్వాసితులకు ప్రత్యామ్నాయాలు చూపించి, నష్టపరిహారం చెల్లించిన తరువాతే పనులు ప్రారంభించామని తెలిపారు. చినపలకలూరు ఆర్వోబీ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.

ఎమ్మెల్యే బి. రామాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గంలో ఈ రైల్వే గేట్ కీలకంగా మారిందన్నారు. ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమస్యను గుర్తించి కేంద్రంతో మాట్లాడి ఆర్వోబీ మంజూరు చేయించడం పెమ్మసాని చంద్రశేఖర్ కృషి ఫలితమని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేశ్నా సేన్‌తో కలిసి మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రైల్వే డీఆర్ ఎం సుధేష్ణ సేన్ , ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ , గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు , టిడిపి జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్య రావు , జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , జడ్పీ చైర్ పర్సన్ హెన్రీ క్రిస్టియనా, టిడిపి నాయకులు ఉద్యోగాల సీతారామయ్య, మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్ , ప్రతిపాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు అలాగే టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467